# తానా పత్రిక

**Telugu Association of North America**


❖ Volume - 27
❖ Issue - 4
❖ December 2019




# We congratulate

# TANA

## on it's
## Successful completion of
## 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

*Chowdary 'Charlie' Yalamanchili, President*

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

***Our Mission***

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**

**Volume-27 Issue-3**
**December 2019**

*

***Editor***
**Sai Brahmanandam Gorti**
Email: gorthib@gmail.com

***Associate Editors***
**Naveen Vasireddy** (India)
Email: kathanaveen@gmail.com

**Ravi Potluri** (USA)
ravicpotluri@gmail.com

*

The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



***President***
**Jayasekhar Talluri**
(631) 523-1999; president@tana.org

***Executive Vice President***
**Anjaiah Chowdary Lavu**
(770)235-2709; evp@tana.org

***Secretary***
**Ravi Potluri**
(267) 252-2496; secretary@tana.org

***Treasurer***
**Sateesh Vemuri**
(925) 989-4536; treasurer@tana.org

***Joint Secretary***
**Ashok Babu Kolla**
(270) 293-0003

***Joint Treasurer***
**Venkat Koganti**
(848) 203-2118

***Community Services Coordinator***
**Malli Vemana**
(646) 824-3349

***Cultural Services Coordinator***
**Sunil Pantra**
(248) 469-2349

***Women Services Coordinator***
**Sirisha Tunuguntla**
(904) 294-5655

***International Coordinator***
**Lakshmi Devineni**
(732) 822-2493

***Sports Coordinator***
**Lokesh Naidu Konidala**
(469) 585-9064

***Councilor-at-large***
**Vinay Kumar Maddineni**
(917) 685-4383

***Chairman, Board of Directors***
**Harish Koya**
(203) 521-6945

***Chairman, Foundation***
**Niranjan Srungavarapu**
(248) 342-6872

***Immediate Past President***
**Satish Vemana**
(703) 731-8367

***Regional Coordinators***
**Suresh Kakarla**
Appalachian - (919) 370-0136
**Anil. C. Uppalapati**
Capital
**Sambaiah Dodda**
DFW
**Satish Chundru**
Mid-Atlantic - (717) 418-8324
**Vijay Krishna Chilmakur**
Midwest
**Koteswara Rao Kandukuri**
New England; (508) 287-5283
**Raja Kasukurthi**
New Jersey; (201) 270-8648
**Sumanth Ramsetti**
New York; (917) 399-0459
**Kiran Duggirala**
North; (732) 781-8102
**Saivinodh Thotakura**
North Central; (502) 418-2979
**Devendra R Lavu**
North West; (503) 780-7318
**Rajanikanth Kakarla**
Northern CA; (510) 509-8748
**Srinivasa R. Yalavarthi**
Ohio Valley; (732) 983-7841
**Naveen Kalagara**
Rocky Mountains; (480) 652-4455
**Sridhar Talluri**
South Central
**Kiran Gogineni**
South East; (347) 307-4457
**Murali Talluri**
South West; (512) 917-8686
**Suresh C. Kandepu**
Southern CA; (714) 623-9852




ముఖచిత్రం
శ్రీ అట్లూరి




TANA Foundation Eye Camps 14



TANA Volenteering Event at Atlanta 18



TANA Manavoori Kosam 5K Run/Walk 16

TANA-BATA Cricket Tournament 22







జీవనారణ్యంలో సాహసయాత్ర 30

TANA - SoCal Bandminton Tournament 24




## ఇంకా...


Editorial ... 05
President Message ... 07
TANA Executive Committee ... 08
TANA Regional Coordinators ... 09
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
TANA Foundation Donation Form ... 12
TANA NW-OR Shelter Cooking ... 20
కథ 2018 ఆవిష్కరణ ... 28
తానా బహుమతి నవల శ్వప్తభూమికి
సాహిత్య అకాడెమి అవార్డు ... 29

కథ: గంగరాజం బిడ్డ
- పూడూరి రాజిరెడ్డి `... 34
కొసరి పాటల కొసరాజు
- చంద్రహాస్ ... 43
కథ: ఒక నేను, కొన్ని నువ్వులు
- చంద్ర కన్నెగంటి ... 51
నివాళి
గొల్లపూడి మారుతీరావు
- ఖదీర్ ... 54
నవోదయ రామ్మోహనరావు
- పుస్తకం.నెట్ ... 58



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు!

క్రిస్మస్ ఏడాదికొకసారి వచ్చేదికాదు; ప్రేమా, స్నేహం, ఆదరణ, ఆప్యాయతలూ పంచితే ప్రతీరోజూ క్రిస్మస్ పండగే.

బంధువులూ, స్నేహితులతో సంతోషాలు పంచుకునే అపురూపమైన సందర్భం, అందరితో సంతోషాలను పంచుకునే శుభసమయం క్రిస్మస్.

*

రెండేళ్ల క్రితం తానా నవలల పోటీ నిర్వహించింది. అందులో శప్తభూమి, నీల, ఒంటరి నవలలకి బహుమతులొచ్చాయి.

శప్తభూమి' నవలా రచయిత శ్రీ బండి నారాయణస్వామికి 2019 సంవత్సరపు సాహిత్య అకాడమీ పురస్కారం వచ్చింది. శ్రీ నారాయణస్వామికి అభినందనలు.

*

ఈ మధ్యనే కొంతమంది సాహితీవేత్తలని కోల్పోయింది తెలుగు సాహిత్యం. వారు- గొల్లపూడి మారుతీరావు, నవోదయ రామ్మోహనరావు, వాసా ప్రభావతి.

వారందరికీ మనందరి తరపునా సాహితీనివాళులు.

ముఖ్యంగా గొల్లపూడి మారుతీరావుకి తానా-2011లో ప్రత్యేక సాహితీ పురస్కార గౌరవం లభించింది.

*

కాలం ఎవరికోసమూ ఆగదు; చూస్తుండగా ఏడాది చివరకి వచ్చేశాం.

కొత్త ఆశలూ, తీర్మానాలతో కొద్ది రోజుల్లో కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం.

కొత్త సంవత్సరం కొత్త శుభారంభం ఇవ్వాలని ఆశిస్తూ...

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం

# Vadilal

## Ice creams

# రుచికరమైన అనుభూతి

Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.




Made From 100% Milk

**NO EGGS.**
**NO PRESERVATIVES.**
**NO ARTIFICIAL FLAVORS.**



# President's Message

**JAYASEKHAR TALLURI**
***President***

ముందుగా తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు!

దట్టమైన మంచులో కుటుంబాలనీ, స్నేహితులనీ కలిపే వెచ్చని పండగ క్రిస్మస్!

తానా ఏటా నిర్వహించే ఫుడ్ డ్రైవ్ సందర్భంగా ఒక మిలియన్ ఫుడ్ క్యాన్స్ అమెరికాలో పంచాము. ఈ ఏడాది చేసిన గొప్ప కార్యక్రమాల్లో ఇది ప్రత్యేకమైన విజయం.

అలాగే తెలుగునాట తానా కొంతమంది యువకులకి CPR తర్ఫీదు క్యాంప్‌లు నిర్వహించింది. ఇది కూడా ఎంతో విజయవంతంగా జరిగింది.

క్రితం నెలలో దుబాయ్‌లో ఉన్న తెలుగువారిని కలిసే అవకాశం లభించింది. ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగువారికి అండగా తానా ఉంటుందనీ, అందర్నీ కలుపుకొని ముందుకు నడుస్తుందనీ చెప్పాము.

రెండేళ్ళ క్రితం తానా నిర్వహించిన నవలల పోటీలో బహుమతి గెలుచుకున్న శ్రీ బండి నారాయణ స్వామికి సాహిత్య అకాడమీ అవార్డు రావడం మనందరికీ గర్వకారణం.

శ్రీ నారాయణస్వామికి తానా తరఫున అభినందనలు.

తెలుగు భాషా, సాహిత్యాలకి తానా ఎప్పుడూ పెద్ద పీట వేస్తుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అందుకే తానా పాఠశాల కార్యక్రమాలని విస్తరించడానికి విస్తరించడానికి ఎంతో కృషి చేస్తున్నాం.

ఈ క్రిస్మస్ సెలవులు మీ సన్నిహితులూ, బంధువులతో ఆనందంగా జరుపుకోవాలని ఆశిస్తూ...

మీ
జయ్ తాళ్లూరి

# TANA EXECUTIVE COMMITTEE - 2019-2021



**Jayasekhar Talluri**
*President*



**Anjaiah Chowdary Lavu**
*Executive Vice President*



**Satish Vemana**
*Past President*



**Ravi Potluri**
*Secretary*



**Sateesh Vemuri**
*Treasurer*



**Ashok Babu Kolla**
*Joint Secretary*



**Venkat Koganti**
*Joint Treasurer*



**Malli Vennam**
*Cummunity Services Coordinator*



**Sunil Pantra**
*Cultural Services Coordinator*



**Sirisha Tunuguntla**
*Women Services Coordinator*



**Lakshmi Devineni**
*International Coordinator*



**Lokesh Naidu Konidala**
*Sports Coordinator*



**Vinay Kumar Maddineni**
*Councilor-at-large*



**Harish Koya**
*Chairman*
*Board of Directors*



**Niranjan Srungavarapu**
*Chairman*
*TANA Foundation*

# REGIONAL COORDINATORS



**Suresh Kakarla**
*Appalachian*



**Anil. C. Uppalapati**
*Capital*



**Sambaiah Dodda**
*DFW*



**Satish Chundru**
*Mid-Atlantic*



**Vijay Krishna Chilmakur**
*Midwest*



**Koteswara Rao Kandukuri**
*New England*



**Raja Kasukurthi**
*New Jersey*



**Sumanth Ramsetti**
*New York*



**Kiran Duggirala**
*North*



**Saivinodh Thotakura**
*North Central*



**Devendra R Lavu**
*North West*



**Rajanikanth Kakarla**
*Northern CA*



**Srinivasa R. Yalavarthi**
*Ohio Valley*



**Naveen Kalagara**
*Rocky Mountains*



**Kiran Gogineni**
*South East*



**Sridhar Talluri**
*South Central*



**Murali Talluri**
*South West*



**Suresh C. Kandepu**
*Southern CA*

# TANA BOARD OF DIRECTORS - 2019-2021



**Harish Koya**
*Chairman*



**Murali Vennam**
*Secretary*



**Jagadish Prabhala**
*Treasurer*



**Dr. Hanumaiah Bandla**
*Director*



**Srinivas Lavu**
*Director*



**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Dr. Chowdary Jampala**
*Director*



**Jayasekhar Talluri**
*Ex Officio Member*
*President*



**Satish Vemana**
*Ex Officio Member*
*Past President*



**Anjaiah Chowdary Lavu**
*Ex Officio Member*
*Executive Vice President*



**Ravi Potluri**
*Ex-Officio Member*
*Secretary, EC*



**Sateesh Vemuri**
*Ex-Officio Member*
*Treasurer, EC*



**Niranjan Srungavarapu**
*Ex-Officio Member*
*Chairman, TANA Foundation*



**Ravi Mandalapu**
*Ex-Officio Member*
*Secretary, TANA Foundation*



**Sasikanth Vallepalli**
*Ex-Officio Member*
*Treasurer, TANA Foundation*

# TANA FOUNDATION 2019-2021




**Niranjan Srungavarapu**
*Chairman*



**Ravi Mandalapu**
*Secretary*



**Sasikanth Vallepalli**
*Treasurer*



**Hema C Kanuru**
*Joint Secretary*



**Ramakanth Koya**
*Trustee*



**Ravi Samineni**
*Trustee*



**Bhakta Balla**
*Trustee*



**Srinivas Chand Gorrepati**
*Trustee*



**Sivaram Yarlagadda**
*Trustee*



**Viswanatha Nayunipati**
*Trustee*



**Rao Yalamanchili**
*Trustee*



**Venkata R Yarlagadda**
*Trustee*



**Srikanth Polavarapu**
*Trustee*



**Suresh Puttagunta**
*Trustee*



**Jayasekhar Talluri**
*Ex-Officio, President*

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ____________________________________________

Address: ____________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ____________________________________________

Billing Address: ____________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**

**Treasurer**

26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# From Coast to Coast, nobody offers faster, easier access to India than Air India!






## From the East Coast

Daily non-stop service from New York (JFK) to Delhi, with continuing service to Mumbai



Daily non-stop service from Newark to Mumbai, with continuing service to Delhi

Three weekly non-stop flights from Washington, D.C. to Delhi



## From the Midwest

Daily non-stop service from Chicago to Delhi, with continuing service to Hyderabad



## From the West Coast

Nine weekly flights from San Francisco to Delhi, with continuing service to Bengaluru six times a week

## Seamless Connections from our Delhi Hub

Passengers continuing to Ahmedabad, Amritsar, Bengaluru, Chennai, Hyderabad, Kolkata and Kochi via *select* Air India flights can clear customs and immigration upon arrival at their final destination.

We also have service from Delhi and Mumbai to over 50 other cities across India and South Asia. For details, fares, and reservations, contact your travel agent, or call 800-223-7776.

एअर इंडिया
AIR INDIA

A STAR ALLIANCE MEMBER

www.airindia.in



# TANA FOUNDATION EYE CAMPS




TANA foundation conducted eye camps at Penugranchiprolu, Krishna district in association with Sankara Eye Hospital, Guntur with sponsorship by Sri Karla Murali garu, North Carolina. This camp is conducted on October 18th, 2019. Nearly 500 people utilized this camp and 145 people identified for eye surgeries. Operations are conducted at Sankara Eye Hospital for free of cost. Medicines and glasses are provided to the patients.



TANA Foundation and Sankara Eye Hospital, Guntur, MCI jointly conducted a free Eye Camp at Guthikonda Kalyanamandapam, Repalle on December 1st, 2019. This Camp is sponsored by Venkata Ramana Yarlagadda, TANA Foundation Trustee. Nearly 590 people attended for this camp and 243 people are recognized at camp for free eye operations. 90 patients are sent for operations on the same day and others were scheduled this month. This is a great success. TANA foundation thank all the people involved in this effort.







# TANA Mana Voorikosam 5K Walk/Run at BayArea

TANA 4th annual Mana Voori Kosam 5k Walk/Run successfully completed with more than 140 members as participants in BayArea, CA on 17th November 2019. It was overwhelming response to the event from the Mountain House and BayArea Telugu people. Special Thanks to all the volunteers and participants who gave us the confidence and inspiration to make this event was grand success.




Thank you for all the support getting from sponsors Bawarchi, SRS Consulting Inc, Zaspar Technologies, Swagath, Mallikarjuna Rao Mamidipaka and Rite Pros.

Thank you Vamsi Paladugu Garu, Chandra Guntupalli Garu and Naeen Kodali Garu for your help on coordinating local people and city team.

Special Thanks to BATA, Asha Jyothi and Virijallu Team.

Rajanikanth Kakarla (TANA Regional Coordinator) introduced TANA Team members Bharath Muppirala, Srikanth Bollineni, Naveen Kodali, Ram Thota, Hari Gakkani, Sreenivas Veerapaneni, Vinay Paruchuri, Krishna Gompa, Sudheer Unnam, Srikar, MV Rao and Anil Polaki.









Bhakta Balla (TANA Foundation Trustee), Sateesh Vemuri (TANA Treasurer) and Venkat Koganti (Joint Treasurer) thanked all the volunteers who worked really hard in making this event a grand success and gave an update on TANA initiatives in Bay Area.

Thank you Jay Thalluri Garu (TANA President), Niranjan Srungavarapu (Tana Foundation Chairman) and Vamsi Vasireddy Garu (TANA Foundation 5K chair) for your Guidance and Support.






# Volunteering Event at Atlanta Food Bank




TANA Atlanta in association with Indian American council Organised Volunteering/Food drive at the Atlanta Food bank.It is heartening to see Next generation kids starting from age 8 to enthusiastically volunteer in Sorting, Packing and Labelling the food items. Approximately 7500 pounds of food items were ready to be dispatched for the needy and this effort sums up to 5000 meals.

This is one of the many ways to encourage Next generation to participate in noble causes.TANA has pledged to do more activities to involve next generation kids for giving back to the community where we live in. This event is coordinated by Regional Coordinator Kiran Gogineni and he thanked Executive Vice president Anjaiah Chowdary Lavu, Board of director Srinivas Lavu, Councilor at large Vinay Maddineni for their help.






ATLANTA
COMMUNITY
FOOD BAN
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America
TANA FOUNDATION
తానా ఫౌండేషన్
స్వాగతం సుస్వాగతం
ATLANTA


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America


THE SALVATION ARMY
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Telugu Association of North America




FOOD DRIVE

# TANA-NW-OR: SHELTER COOKING

This the season to count your blessings and help spread smiles among the needy. TANA NW region volunteers Sriram, Jagan, Arun, Triveni, Anjaneya Raju, Bala, Kalai cooked dinner for homeless people at Salvation Army, Portland on Saturday, December 7th. Special thanks to Bala and Kalai for sponsoring the event and regional coordinator, Dev Lavu for leading it.















MEDICAL INSURANCE
FOR VISITORS TO USA
New York
OUR SERVICES
USA VISITOR INSURANCE
INTERNATIONAL TRAVEL INSURANCE
SCHENGEN / EUROPE INSURANCE
TRIP CANCELLATION INSURANCE
INTERNATIONAL STUDENT INSURANCE
NEW IMMIGRANT INSURANCE
MURALI TALLURI
FOUNDER
+1 (512) 917-8686
murali@visitorsplaza.com
VISITORS PLAZA
Visitors Medical Insurance Experts
www.visitorsplaza.com | info@visitorsplaza.com
1.800.610.2567



# TANA/BATA Cricket Tournament







Telugu Association of North America (TANA) in association with Bayarea Telugu Association (BATA) and San Ramon Cricket Association (SRCA) organized its third Annual Men and Women Cricket Tournament at San Ramon, California on 17th November 2019.

There was overwhelming response to the tournament from the community in short notice. In total over 20 teams participated in this event, involving more than 200 players. All 3 play grounds was packed with well-prepared players and enthusiastic supporters and fans. The tournament started early morning around 8am and went to till 7pm.

Semis and Final match conducted in Flood Lights.

Tournament Organizers Kalyan Kattamuri, Yaswanth Kuderavally, RajaniKanth Kakarla, Satheesh Vemuri, Bhakta Balla and Venkat Koganti thanked all the teams for their participation and continued support in organizing this successful tournament and said the money raised will help in support of Kerala Flood Relief.

Speaking on the occasion Bill Clarkson (San Ramon Mayor) and other dignitaries said they were extremely happy with the response and congratulated BATA/TANA/SRCA leadership and all the players for their dedication. All The dignitaries distributed prizes and cups to winners and runners of the tournament.

Rajanikanth Kakarla (TANA Regional Coordinator) introduced TANA Team members Ram Thota, Hari Gakkani, Sreenivas Veerapaneni, Vinay Paruchuri, Krishna Gompa, Sudheer Unnam, Srikar and Leon.

Yaswanth Kudaravalli (BATA President), Rajanikanth Kakarla (TANA Regional coordinator), Sateesh Vemuri (TANA Treasurer) Bhakta Balla (TANA Foundation Trus-



tee) and Venkat Koganti (Joint Treasurer) thanked all the volunteers who worked really hard in making the event a grand success and gave an update on TANA/BATA initiatives in Bay Area.

Yawanth Kuderavally(BATA President) and Kalyan Kattamuri introduced BATA Team Veeru Vuppala, Kamesh Malla, Hari Chikoti, Ravi, Vijaya Aasuri, Prasad Mangina, Srisha Battula and other volunteers in making the event a grand success.

Rajanikanth Kakarla (TANA RVP) thanked Jay Thalluri (TANA President) and Anjaiah Chowdary Lavu (Executive Vice President) who helped us to make this event success.






# TANA–SoCal Badminton Tournament 2019

## *Grand success and raised a fund for kid's scholarships*











TANA SoCal team successfully conducted the Badminton Tournament on Dec 7th, 2019 to support TANA foundation scholarships program 4th time in Los Angeles. Our main intention was to provide scholarships for higher education to financially disadvantaged meritorious students through this program.

Thanks to all the participants for their great support. TANA Badminton Tournament 2019 was a grand success with an outstanding participation of 40 teams from Irvine, Eastvale, Los Angeles, Cypress, Torrance and Thousand Oaks (Valley).






Following are the winners & runners of each category.

***Men's Doubles – Advanced***

**Winners:** Amar Kethireddy
Ashok Balasubrahmaniyam

**Runners:** Saket Dandawate
Vimal Earnest

***Men's Doubles – Beginners***

**Winners:** Rahul Vasireddy
Vijay Ponuganti

**Runners:** Ram Chaparala
Rajesh Yadlapalli

***Women's Doubles***

**Winners:** Minu Suravarapu
Sindhura Katta

**Runners:** Anusha Billakanti
Kavitha Byrappa



***Mixed Doubles***

**Winners:** Minu Suravarapu
Ashok Balasubrahmaniyam

**Runners:** Sindhura Katta
Krishna Tummala

***Kids Singles: (Benefit Match)***

**Winners:** Rishi Dwadasi

**Runners:** Nishkal Gedala

Event started with Mixed doubles, Amar Kethireddy, Rahul Vasireddy and Rajesh Yadlapalli took a roll of umpiring. That really helped Vinod Burugupalli to conduct the event successfully with all other categories like mens Doubles (Advanced & Beginners), Womens doubles and kids Singles (Benefit Match). Thank you all for the great volunteer support to make this event grand success and coming forward to help the kids in need.

Special Thanks to Srikanth Moparthy for the food co-ordination & Srikanth Ramineni for capturing the event pictures.




ఉత్తర అమెరికా తెలుగు సంఘము
BADMINTON TOURNAMENT
LOS ANGELES













# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| **Gainesville - VA** | gainesville.va@curielearning.com |
| **Ellicott City - MD** | ellicottcity.md@curielearning.com |
| **German Town - MD** | germantown.md@curielearning.com |
| **Edison - NJ** | edison.nj@curielearning.com |
| **Exton - PA** | exton.pa@curielearning.com |
| **Cumming - GA** | curie.atlanta@gmail.com |
| **Frisco - TX** | frisco.tx@curielearning.com |
| **Troy - MI** | troy.mi@curielearning.com |
| **Plymouth - MN** | plymouth.mn@curielearning.com |
| **Richmond - VA** | richmond.va@curielearning.com |
| **Apex - NC** | apexcurie@gmail.com |
| **Sunnyvale - CA** | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**

# కథతో పులకించిన గోదావరి తీరం

## *నర్సాపురంలో కథ 2018 ఆవిష్కరణ*







గత 29 సంవత్సరాలుగా వాసిరెడ్డి నవీన్, పాపినేని శివశంకర్ సంపాదకులుగా కథాసంకలనాలు ప్రచురిస్తున్న కథాసాహితి వారి 29వ సంకలనం *కథ 2019* మొన్న 24 నవంబర్ 2019, ఆదివారంనాడు గోదావరి తీరాన నర్సాపురంలో ఆవిష్కరణ జరిగింది. ఈ కథా సంకలనాలకు 1999 నుండి తానావారి ఆర్థిక సహకారం ఉంది.

రెండు రాష్ట్రాల్లోని అనేకమంది రచయితలతో పాటు కథ 2019లో తమ కథలు చోటు చేసుకున్న కథా రచయితలు పదిహేనుమందిలో పదకొండు మంది ఈ సభలో పాల్గొన్నారు. నర్సాపురం శ్రీ వై.ఎన్. కాలేజీ యాజమాన్య సహకారంతో ఈ ఆవిష్కరణ సభ పండగలా జరిగింది.

నర్సాపురం వాస్తవ్యులు, కథాభిమాని కొప్పర్తి రాంబాబుగారు సభకు స్వాగతం పలికారు. శ్రీ వై.ఎన్. కాలేజీ కార్యదర్శి డా॥ చినమిల్లి సత్యనారాయణరావు గారు తాము నిత్యం నిర్వహించే సాహిత్య కార్యక్రమాల వివరాలను తెలిపారు. ఇలా ఈ సంకలనం తమ కాలేజీలో ఆవిష్కరించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సంపాదకుల్లో ఒకరైన వాసిరెడ్డి నవీన్ 29 ఏళ్ల కథాప్రస్థానాన్ని క్లుప్తంగా వివరించారు.

*కథ 2018* సంకలనాన్ని తానా జీవనసాఫల్య పురస్కార గ్రహీత, ప్రముఖ విమర్శకులు, విద్యావేత్త వేల్చేరు నారాయణరావుగారు ఆవిష్కరించారు. ఈ వార్షిక సంకలనాలు ఎంతో విలువైనవని, వీటి విలువ వర్తమానంలో కంటే భవిష్యత్తులో మరింతగా ఇనుమడిస్తుందని, వార్షిక సంకలనాలు వెలువరించే తీరు పట్ల సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఈ ప్రచురణ కొనసాగాలని మన:పూర్వకంగా కోరుకున్నారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి కె. శివారెడ్డి 29 సంవ






# తానా బహుమతి నవల శప్తభూమికి 2019 సంవత్సరానికి కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం

తానా సంస్థకు, తానా ప్రచురణల కమిటీకి వన్నె తెచ్చే వార్త ఇది. తానా ప్రచురించిన పుస్తకాలు అన్నీ పాఠకాదరణ పొందాయి. ఇప్పుడు కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారం రావడం అదనపు ఆదరణ. శప్తభూమి నవలకు 2019 సంవత్సరానికి కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారాన్ని ప్రకటించింది. ప్రముఖ రచయిత, చిత్రకారులు, కవి శీలా వీర్రాజు, ప్రముఖ కథ, నవలారచయిత కేతు విశ్వనాథరెడ్డి, కవి, రచయిత వాడ్రేవు చినవీరభద్రుడు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఈ పురస్కారం లభించిన తానా బహుమతి నవల శప్తభూమి రచయిత **బండి నారాయణస్వామికి తానా అభినందనలు తెలియజేస్తోంది.** అంతేకాక, 2017 సంవత్సరంలో తానా నిర్వహించిన నవలల పోటీలో బహుమతి పొందిన నవలలు మూడోసారి పునర్ముద్రణ పొందాయి. ఇది కూడా అరుదైన ఆదరణే.

త్సరాలుగా ఈ సంకలనాలతో తనకున్న అనుబంధాన్ని ఎంతో ఆత్మీయంగా సభ ముందుంచారు.

సంకలనంలోని కథలన్నిటినీ సాకల్యంగా అత్యంత నేర్పుతో ప్రముఖ రచయిత్రి వి. ప్రతిమ సమీక్షించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ దర్శకుడు, పసలపూడి కథల వంశీ మూడే ముక్కలు మాట్లాడి సభికులను ఆశ్చర్యపరిచారు. ఆత్మీయ అతిథులుగా విచ్చేసిన కళాశాల కోశాధికారి పొన్నపల్లి శ్రీరామారావు, నిత్యం తెలుగు వెలుగు కార్యక్రమాలు నిర్వహించే అరిపిరాల నారాయణరావు నర్సాపురపు సాహిత్య విశేషాలను వివరించారు. కథా సంకలనాల మరో సంపాదకులు పాపినేని శివశంకర్ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు నడప గలగటం తమకే ఆశ్చర్యమని, నిశ్చయంగా దీన్ని కొనసాగించటానికే నడుం కట్టుకున్నామని వివరిస్తూ, కథల ఎన్నిక పూర్వాపరాలను సమీక్షించారు. ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న తానాకు కృతజ్ఞతలు తెలియజేశారు.



భోజన విరామానంతరం ప్రముఖ కథా రచయిత, యాత్రా కథన రచయిత దాసరి అమరేంద్ర *కథ 2019* కథారచయితలతో ముఖాముఖిని నిర్వహించారు. ఈ సంకలనంలోని పదకొండుమంది రచయితలు తమ కథల నేపథ్యాలను, ఎన్నుకొన్న వస్తువును కథగా మలచటంలో తమ అనుభవాలను వివరించిన తీరు సభికులను ఎంతగానో ఆకట్టుకుంది.

ఒక మంచి సాహిత్యసభలో పాల్గొన్నామన్న సంతృప్తి, మంచి కథల పుస్తకాన్ని కొనుక్కొన్నామన్న తృప్తి ఆహూతుల కళ్లల్లో స్పష్టంగా కనిపించిన ఈ సభ కథాసాహితి చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందనటంలో సందేహం లేదు.

# జీవనారణ్యంలో సాహసయాత్ర

చౌదరి జంపాల




***తానా ఉత్తర అమెరికా తెలుగు సంఘం 2019లో నిర్వహించిన నవలల పోటీలో 2 లక్షల రూపాయల బహుమతిని ఏకగ్రీవంగా గెలుచుకున్న రచయిత శ్రీ సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి నవల కొండపొలం డిసెంబరు 25న హైదరాబాదులో ఆవిష్కరించబడుతున్న సందర్భంలో ఆ పుస్తకానికి తానా పూర్వ అధ్యక్షులు, నవలల పోటీ నిర్వాహకులు డాక్టర్ జంపాల చౌదరి వ్రాసిన ముందుమాట***

దట్టమైన అడవిలో కొండల మీద చెట్ల కింద పడుకున్న అనుభవం నాకులేదు. అప్పుడప్పుడూ అడవులగుండా ప్రయాణం చేసినా, కారు అద్దాల భద్రత వెనుక నుండే నేను అడవిని చూసింది. నాకు తెలిసినవారిలోనూ అడవిలో బతికిన అనుభవమున్న వాళ్లు చాలా తక్కువ. కానీ ఈ ఇరవై ఒకటవ శతాబ్దంలో ఇప్పటికీ, తెలుగుదేశంలో కొంతమంది మధ్య తరగతి మనుషులు తమ మీద ఆధారపడిన జీవాలను బతికించుకోవడానికి తమ గ్రామాలు, ఆవాసాలు విడచి, స్వచ్ఛందంగా కొన్ని నెలలపాటు అడవుల్లో సంచారం చేస్తూ, వందలయేళ్లకు ముందు తమ పూర్వీకులు బతికినట్టు బతకవలసి వస్తుందని తెలిసినప్పుడు చాలా ఆశ్చర్యం వేసింది.

నల్లమల అడవుల చుట్టుపక్కల గ్రామాల్లో అప్పుడప్పుడూ వర్షాభావం చేత తమ గొర్రెలకు తినడానికి మేత, తాగటానికి నీరు లేనప్పుడు, వర్షాలు పడేవరకు తమ గొర్రెలని బతికించు కోవటం కోసం గొర్రెలకాపరులు అడవిబాట పడతారు. ఊరిలో కొన్ని కుటుంబాల మనుష్యులు కలసి తమ గొర్రెలమందలని కలుపుకొని అడవిలో మేత, నీరు దొరికే స్థలాలను వెతుక్కొంటూ మళ్లీ తమ ఊరిలో వానలు పడి తమ గొర్రెలకు నీరు, మేత దొరికేవరకు వారు అడవుల చుట్టూ సంచరిస్తుంటారు. ఇలా చేసే వనవాసాన్ని స్థానికులు కొండపొలం వెళ్లటం అని వ్యవహరిస్తారు. ఈ కొండపొలానికి వెళ్లేవాళ్లలో చాలా ఏళ్ల అనుభవంతో తల నెరిసిన వారి దగ్గరనుంచి, మొదటిసారి వెడుతున్న వయసు పిల్లగాళ్ల వరకు ఉంటారు. కొన్ని తరాలుగా ఈ గొర్రెల కాపరుల కుటుంబాలకు ఇలా తరచు కొండపొలం పోవలసి రావటం తప్పక పోవటంతో, ఒక ప్రత్యేకమైన జీవనవిధానం, పద్ధతులు, ఆచారాలు ఏర్పడ్డాయి.

వాళ్లు అడవులలోకి వెళ్లి అన్నాళ్లు ఉండేది సాహసం కోసమో, థ్రిల్ కోసమో కాదు. అయినా ఈ వనవాసానికి గుండె ధైర్యం ఉండాలి. అడవి గురించి తెలిసి ఉండాలి. తమ మీద ఆధారపడి వచ్చిన వందలాది మూగజీవాలను కనురెప్పల్లా కనిపెట్టుకుంటూ, రెప్పపాటులో దెబ్బతీయడానికి అడవిలో పొంచి ఉన్న ఎన్నో విపత్తుల నుంచి మెలకువతో కాసుకోవాలి. అడవిలో ఎక్కడ గడ్డి ఉందో, ఎక్కడ నీరు దొరుకుతుందో తెలిసి ఉండాలి. కొండల, కోనల దారులు ఎరిగి ఉండాలి. చెట్టు మొదలుకీ, చుట్టుకుని పడుకొన్న కొండచిలవకీ తేడా తెలియాలి. ఎడగండునీ, చిరుబులినీ గుర్తుపట్టగలగాలి. పెద్దపులి ఆనుపానులు తెలుసుకోగలగాలి. ఈ కోరగల్ల జంతువుల నుండి, ప్రకృతి వైపరీత్యాల నుంచే కాదు, అడవి మనుషుల దగ్గర నుంచి, గంధపు చెక్కల

దొంగల నుంచీ కూడా తమను, తమ మందలనూ రక్షించుకోవాలి. కొండజ్వరం రాకుండా చూసుకోవాలి. ఈ వనవాసం నిజంగానే అబ్బురపరచే ఒక సాహస పోరాటమే.

అయితే ఇప్పటివరకూ మనకు ఈ నిత్యజీవిత పోరాటపు సాహసగాథ గురించి మనకు చెప్పినవారు ఎవరూలేరు. ఇదుగో, ఈ సాహసయాత్రలో మనల్ని భాగస్వాములను చేస్తుంది ఈ కొండపొలం నవల. మరి అడవి అంటే తెలీని మనకు ఒక అనుభవజ్ఞుడైన మార్గదర్శి (గైడ్) కావాలి కదా. ఈ కొండపొలాన్ని స్వయంగా అనుభవించిన రాయలసీమ బిడ్డ, చేయి తిరిగిన ప్రముఖ రచయిత, సన్నపురెడ్డి వెంకటరామి రెడ్డిగారు స్వయంగా మనల్ని ఈ యాత్రకు తీసుకు వెళుతున్నారు. బయటివారు చూడలేని, తెలుసుకోలేని అనేక విషయాలను అసమాన ప్రతిభతో, నైపుణ్యంతో మనకు చూపించబోతున్నారు.

ఈ సాహసయాత్రలో మనం వందలాది గొర్రెలను కాచుకొంటూ ఓబిలం (అహోబిలం) చుట్టుపక్కల పల్లెలపాయ, బింగోని బావి, గద్దగూడుకొండ, చింతల సడ్డు, ఇనప సరుట్లు, రేగిమానుకొండ, గాలికుప్ప, తుమ్మమాని ఏనె, మబ్బుసెల, రాసాల చేను, పెద్దపులి సెల, దొంగ చెలిమ, కులుకుడు గుండాలు, జివ్విమాను బండ, ఒన్నూరమ్మ కోట, బాలప్పబావి, వంటి ప్రాంతాలు తిరుగుతాము. అక్కడి బోడులు, మిట్టలు, పేటలు, కొండలు, ఏనెలు, సెలలు, వాగులు, వంకలు అన్నీ మనకు పరిచయ మౌతాయి. దారిలో స్థానిక స్థల పురాణాలు, మందిలో ప్రచారంలో ఉన్న అనేక కథలు కూడా చెబుతాడు మన మార్గదర్శి. ఆ ప్రాంతపు భాష, యాస, పలుకుబడి, మాటతీరును మనం అర్థం చేసుకొని ఆనందించేట్లు చేస్తాడు. భిల్లు, చందనం, ఏపె, సీకరేణి, సిరిమాను, పాలికె, తాండ్ర, మద్ది, నండ్ర వంటి రకరకాల చెట్లను చూస్తాము. పరిక్కాయ, ఈతకాయ, టూకీపండు, మోవిపండుల రుచులు తెలుస్తాయి. కొండల పైన, సెలలలోన మొలిచే అనేక రకాల గడ్డి మనకు కనిపిస్తుంది. నేండ్రగడ్డి కనిపిస్తే గొర్రెలు దబ్బుగోగడిని, పీచుగోగడిని, బొచ్చుగడ్డినీ మూచూడవని గమనిస్తాము. ఎడుగండు ఎదురుపడితే గట్టిగా హడలుకొడితే చాలని, కానీ పెద్దపులి అలా జడవదని, మనమే దూరంగా తప్పుకోవాలని మన అనుభవానికి వస్తుంది. ముచ్చుగొర్రెకూ, బొల్లిగొర్రెకూ తేడా తెలుస్తుంది. మందలో కారుపొట్టేలు, దొడ్డిపొట్టేలు తలపొట్టేళ్ల తరతమ స్థానాలు అర్థమవుతాయి. ఎదగొర్రెల యవనదశల వెంపర్లాటే కాదు; కొండచిలవల ప్రణయ కాండ గురించి కూడా తెలుస్తుంది.

మరి మీరు ఈ అద్భుతయాత్రకు సిద్ధంగా ఉన్నారా?

*

మానవ జీవితపు తొలిదశ అడవులలో ఆహార సేకరణతో మొదలైనా, పరిణామ క్రమంలో తరువాత దశనుంచీ వ్యవసాయము, పశుపోషణ జీవితంలో ముఖ్యభాగాలయ్యాయి. ఇప్పటికీ ఈ రెండు వృత్తులూ సమాజానికి ముఖ్యావసరాలే. అయితే తెలుగు సాహిత్యంలో వ్యవసాయ సంబంధిత విషయాలకు పెద్దపీటే వేసినా, పశుపోషణ వృత్తికి అంత ప్రాముఖ్యత ఇచ్చినట్లు కనపడదు. ముఖ్యంగా ఆధునిక సాహిత్యంలో పశుపోషణ ముఖ్యాంశంగా ఉన్న కథలు, నవలలు బహు తక్కువ. ఉన్న కొద్ది కథల్లోనూ వ్యవసాయానికి అవసరమైన పశువుల (ఎద్దుల) ప్రసక్తే ఎక్కువ. మన ప్రాంతాల్లోనూ, ప్రపంచపు నలుమూలల సంస్కృతులలోనూ కనిపించే గొర్రెల గురించి, గొర్రెలకాపరుల జీవితాల గురించి తెలుగులో వ్రాసినది తక్కువ.

అలాగే తెలుగులో అడవి ముఖ్యపాత్రగా ఉండే పుస్తకాలూ తక్కువే; ఉన్నకొద్దీ కూడా గిరిజనుల జీవితాల గురించి లేక నక్సలైటు ఉద్యమం గురించి రాసినవే. ఇటీవలే వచ్చిన అడవి నుంచి అడవికి (జయతి లోహితాక్షన్ స్వీయ



అనుభవాలు) కొంత మినహాయింపు అనుకుంటాను.

ఈ రెండు వస్తువులనీ (గొర్రెలకాపరుల జీవన విధా నాన్ని, అడవిని) కలుపు కొంటూ మనలో చాలా మందికి పరిచయంలేని ఒక ప్రత్యేక జీవన పోరాటాన్ని, ఈ కొండపొలం నవలలో, మన కళ్ల ముందు వాస్తవికంగా ఆవిష్కరిస్తున్నారు సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి.

*

అయితే ఈ నవల ఒక్క అడవి సంచారానికే పరిమితంకాలేదు. కొన్ని విషయాలను సూక్ష్మంగానూ, మరెన్నో విషయాలను స్థూలంగానూ చర్చిస్తుంది.

కథానాయకుడు రవికి కొండపొలం పోవటం ఇదే మొదటిసారి. తప్పనిసరి పరిస్థితులలో, తండ్రికి సాయంగా, అతను కొండపొలం వెళ్లవలసి వచ్చింది. ఇది అతనికి పరిచయం ఉన్న ప్రపంచానికి బహు దూరమైన ప్రపంచం. ఆ ఊళ్లో ఎవరూ చదవని చదువు (బీటెక్) చదివిన రవి, ఊర్లో గొర్రెల కాపరుల జీవితానికి దూరంగా, ఇంటి పనులు చేయనంత సుకుమారంగా పెరిగాడు. బెరుకువల్ల ఇంటర్వ్యూలు సరిగా చేయక ఉద్యోగాన్ని సంపాదించలేక ఆత్మ న్యూనతతో బతుకుతున్న రవి, అడవికి వచ్చినా, గొర్రెలను కాయటం బదులు తన భయాన్నే కాసుకుంటూ ఉన్నాడు మొదట్లో. ఆ భయం అతన్ని తన చుట్టూ ఉన్న అడవిని కూడా సరిగ్గా చూడనివ్వలేదు. మిగతా అన్ని అనుభవాలకూ ఈ భయం అడ్డె నిలచింది. అయిదు బత్తేల పాటు (40 రోజులు) అడవిలో తిరిగే సరికి రవికి అడవి గురించీ, గొర్రెల గురించీ, తనవాళ్ల గురించీ, తన గురించీ కొన్ని సత్యాలు ఎరికకు రావటం ఈ నవల ముఖ్య ఇతివృత్తాలలో ఒకటి. ఈ జ్ఞానం రవి జీవితాన్ని మెరుగు పరచింది. ఊర్లో మిగతా యువతతో ఈ జ్ఞానాన్ని పంచుకొని వారికీ దారిచూపేలా చేసింది.

ఈ నవల రవి ఒక్కడి గురించే కాదు; అతనితో పాటు కొండపొలానికి వెళ్లిన మిగతావాళ్ల గురించి కూడా. అంతేకాదు, ఊరిలో మిగిలి ఉన్నవారి గురించి కూడా. మారుతున్న ఆర్థిక సామాజిక పరిస్థితులలో ఒక్కొకరిదీ ఒక్కో కథ, ఒక్కోరకమైన వ్యథ. అయినా మనుషుల మధ్య ఉండే ప్రేమలు, బాంధవ్యాలూ, ఆశలూ, వైషమ్యాలూ, వైరుధ్యాలూ జీవితాన్ని సప్తవర్ణాల మిశ్రమంగా ఎలా చేస్తాయో రవికి తెలిసివస్తుంది. అలిగి పుట్టింటికి వెళ్లి తిరిగిరాని భార్యకోసం వేదనపడే అంకయ్య, కూతురుకు తనకు ఇష్టంలేని సంబంధం చేస్తున్న భార్యపట్ల కోపించిన రామయ్య, అల్లుడికిస్తానన్న కట్నంకోసం మందను అమ్ముకో వలసి వచ్చిన పాములేటి, చస్తే సేద్యగాడి సంబంధం కూతురుకి చేయనని పట్టుపట్టిన తిరిపేలు, పోలీసుల భయంతో అటు గ్రామంలో ఉండలేక, చందనపు దొంగల భయంతో అడవిలోనూ స్వేచ్ఛగా తిరగలేక సంచార జీవితం చేస్తున్న యానాదులు, రవి గుండెలోనే కాదు, మన గుండెల్లోనూ ముద్రలు వేస్తారు.

కొండపొలం వెళ్లిన బృందానికి పెద్దదిక్కు ముసలి పుల్లయ్య ఇంకో ముఖ్యపాత్ర. అనుభవంతో తలపండిన పుల్లయ్యకు కొండపొలం వచ్చిన వారందరూ- మానుసులూ, గొర్రెలూ- సురక్షితంగా ఇంటికి తిరిగివెళ్లటం అన్నిటికన్నా ముఖ్యమని తెలుసు. ఉడుకురక్తపు యువకులు తొందరపడి అడవిజంతువులతోనూ, అడవిలోఉన్న చెడ్డ మనుష్యులతోనూ గొడవలు పడి అపాయానికి లోను కాకుండా ఉండటానికి. అందర్నీ ఒక కంట కని పెడుతూ, తన అనుభవాన్ని అందరితో పంచు కుంటూ, అవసరమైనప్పుడు అదిలిస్తూ ఉండే పుల్లయ్యకు తమకు అడవికీ ఉన్న సంబంధం గురించి స్పష్టత ఉంది. ఈ అడవికి తాము చుట్టపు చూపుగా వచ్చినవాళ్లు. తమ పని తాము చూసుకుని మర్యాదగా తిరిగి పోవాలి; అడవికి నష్టం కలిగించ కూడదు; చెట్లు నరకటమూ, అడవిజంతువులను చంపడమూ తాము చెయ్యాల్సిన పనికాదు, ఏ పెద్ద పులైనా దాడి చేసినా, దానితో కలబడి దెబ్బలు తినే బదులు, దానికి ఒకటో రెండో గొర్రెల్ని పుల్లరిగా ఇవ్వటమే మిగతా మందకూ, కాపరులకూ క్షేమం అని తెలిసిన వ్యక్తి. ఇది పెద్దపులి రాజ్యమనీ, ఆకలి తీర్చుకునే హక్కు దానికీ ఉందని, దాని మానాన దాన్ని పోనిస్తూ, తమమానాన తాము పోవటమే

ఉత్తమమార్గమని గుర్తెరిగినవాడు. తన అనుభవంతోనూ, మాటకారితనంతోనూ, అవసరమైనప్పుడు వెటకారంతోనూ మిగతావారి సమస్యలను సానుభూతితో పరిష్కరించే పుల్లయ్య పాత్రను రచయిత మలిచిన తీరు మెచ్చుకోతగ్గది. అడవిలో తిరుగుతున్నందుకు తమకు పుల్లరి కట్టమని వచ్చిన చెంచులతో పుల్లయ్య వ్యవహరించిన తీరు నన్ను చాలా అలరించింది.

రచయితకు అడవి, అక్కడి జంతువులే కాదు, ఊర్లో మనుషుల గురించి కూడా బాగా తెలుసు. ప్రస్తుత ఆర్థిక సామాజిక పరిస్థితులు రైతుల, గొర్రెలకాపరుల కుటుంబ సంబంధాలను, బాంధవ్యాలను ఎలా విచ్ఛిన్నం చేస్తున్నాయో తెలిసిన ఈ రచయిత ఈ నవలలో అనేక ఉపకథలలో ఈ విషాదపు అనేక పార్శ్వాలను మనకు చాలా ప్రతిభావంతంగా చూపిస్తాడు. అంకయ్య అనే గొర్రెల కాపరి ఫోనులో మాట్లాడుతూ తన భార్య ముందు తన ప్రేమనూ, తన నిస్సహాయతనూ వెల్లబరచిన సన్నివేశాన్ని రచయిత నిర్వహించిన తీరుకి గుండె చిక్కబడుతుంది. అప్పుల బాధకు తాళలేక ఆత్మహత్యకు తయారైన రైతు, తన చావు తర్వాత విధులకు అయినవాళ్లు ఇబ్బంది పడకుండా అన్నీ సమకూర్చుకొని మరీ చనిపోవటం వెనుక ఉన్న మర్మాన్ని వెదికినప్పుడు కంటికి చెమ్మ వస్తుంది.

గొర్రెలకాపరులకు గొర్రెలకు మధ్య ఉండే సంబంధాన్ని రచయిత ఈ నవలలో ఆవిష్కరించిన తీరు చాలా ఆర్ద్రంగా ఉంటుంది. తమ సంరక్షణలో ఉన్న మూగ జీవాల పట్ల గొర్రెల కాపరులకు చాలా ప్రేమ; పసిబిడ్డలను చూసుకున్నట్లు వాటి బాగోగులను చూసుకొంటారు. వాటి సంక్షేమాన్ని తమ బాధ్యతగా భావించి ఆరాటపడుతుంటారు. తన గొర్రెలకు తిండీ, నీరు సరిగా దొరకని రోజున తాను కూడా తిండి తినలేని గురప్ప లాంటి మనుష్యులను రచయిత మనకు పరిచయం చేస్తాడు.

✻

రచయిత స్వీయానుభవాల, పరిశీలనలలో జన్మించిన ఈ కొండపొలం వాస్తవికతను నింపుకొని ప్రామాణికతను సంతరించుకుంది. మనుషుల పట్ల, జంతువులపట్ల, పర్యావరణం పట్ల రచయితకున్న సానుభూతి, సంతులన దృష్టి ఈ నవలను అరుదైన మానవీయతతో నింపాయి.

కొండపొలం వెళ్లిన బృందానికి పెద్దదిక్కు ముసలి పుల్లయ్య. చెట్లు నరకటమూ, అడవిజంతువులను చంపడమూ తాము చెయ్యాల్సిన పనికాదు, ఏ పెద్దపులైనా దాడి చేసినా, దానితో కలబడి దెబ్బలు తినే బదులు, దానికి ఒకటో రెండో గొర్రెల్ని పుల్లరిగా ఇవ్వటమే మిగతా మందకూ, కాపరు లకూ క్షేమం అని తెలిసిన వ్యక్తి. ఇది పెద్దపులి రాజ్యమనీ, ఆకలి తీర్చుకునే హక్కు దానికి ఉందని, దాని మానాన దాన్ని పోనిస్తూ, తమ మానాన తాము పోవటమే ఉత్తమమార్గమని గుర్తెరిగినవాడు.

సన్నపురెడ్డిగారు ఈ కథ చెప్పిన తీరు కూడా బహు గొప్పది. తెరలు తెరలుగా ఉత్కంఠ పెంచుతూ ఈ నవల ఎక్కడా ఆగకుండా చదివిస్తుంది. రచయిత తనకు తెలిసినదంతా ఊకదంపుడుగా మనకు చెప్పటం కాకుండా అవసరమైనప్పుడు అవసరమైనంతవరకే చెప్పడంతో మనకు విసుగు కలగదు. రచయిత భాషను ఉపయోగించుకున్న తీరు కూడా మెచ్చుకోతగ్గది. కొన్ని సన్నివేశాలు, సంభాషణలు మళ్లీ మళ్లీ చదివించాయి. అనంతపురపు మాండలికంలో పాత్రోచితమైన సంభాషణలు, సామెతలు ఒక పక్క, కొండల, అడవుల, అడవిజీవాల గురించి అద్భుతమైన కవితాత్మక వర్ణనలు ఇంకోపక్క. కథలతోనూ, నవలలతోనూ పేరుగన్న సన్నపురెడ్డిలో ఒక మంచికవి ఉన్నాడని ఈ నవలతో అందరికీ తెలుస్తుంది.

✻

అరుదైన వస్తువు, పాత్రలు, స్థలకాలాలు ఎన్నుకొని, చిక్కటి కథాక్రమం, కథన విధానం, మంచి ముగింపు, చక్కటి భాష, అంతర్లీనమైన తాత్వికతలను చక్కగా సమతూకంలో సంతరించుకున్న ఈ కొండపొలం చదివిన ప్రతిసారీ నాకు మరింత గొప్పగా అనిపించింది. 2019 తానా నవలల పోటీలో రెండు లక్షల రూపాయల బహుమతిని అందుకొంటున్న ఈ కొండపొలం పాఠకుల, విమర్శకుల మెప్పును పొంది, సమకాలీన తెలుగు సాహిత్యంలో ప్రముఖ స్థానాన్ని అందుకొంటుందని నా నమ్మకం.

✻

ఇంకా ఆలస్యమెందుకు?

ముందుకు సాగండి. ఈ సాహసయాత్రను మీరూ అనుభవించండి.

కథ

# గంగరాజం బిడ్డ

పూడూరి రాజిరెడ్డి



పూర్ణలత నాకంటే రెండేండ్లు పెద్దదే కావొచ్చు; అప్పటికే లగ్గాలా కనబడేది. ఆమెను కనీసం తలుచు కోగానే నా ఒంట్లోకి సిగ్గు ఎక్కివచ్చేది. ఎదురుపడితే నా కాళ్లల్లో నడక తడబడేది. ఆమె కంట్లో పడకుండా ఉండటానికే సాధ్యమైనంత ప్రయత్నించేవాణ్ని. కానీ నేను పొట్టిగా ఉంటానా! పొడుగ్గా ఉన్నందున తరగతి గదిలో ఆమె నా వెనక వరుసల్లో కూర్చునేది. ఆమె గమనింపులో ఉంటానన్న సంగతే నా శరీరాన్ని బిగుసుకుపోయేలా చేసేది.

ఆరోజు మా లెక్కల సారు రాలేదు. దాంతో పిలగాండ్లందరూ ఒక్కొక్కరిగా బయటికి వెళ్లిపోయారు. అక్కడ ఐదో తరగతివాళ్లకు ఆటల పీరియడ్ ఇప్పుడు. సత్తయ్య సారు ఖోఖో ఆడిస్తాడు. 'రామయ్య పొలం చుట్టుకొలత' లెక్కతో కుస్తీపడుతూ నా పక్కలు చూసుకోలేదు. బంతికి కూర్చున్నట్టుగా ఖాళీ జోరతట్లు, వాటి ముందు వడ్డించినట్టుగా పుస్తకాలు! లేవడానికి వీలుగా కాలు విడిపించుకుంటుండగా అంతటి నిశ్శబ్దంలోనూ ఒక మెత్తటిలంగా పెరపెర శబ్దం మెడ తిరిగేటట్టు చేసింది. పూర్ణలత! కూర్చుని ఏదో రాసుకుంటోంది. తేలికగా ఉన్న దేహంలోకి బరువు ఏదో వచ్చి కూర్చుంది. లేవడం ద్వారా తన దృష్టిని మరల్చుతానన్న స్పృహ నన్ను అలాగే బొమ్మలాగా కూర్చునేలా చేసింది. సత్తయ్య సార్ విజిల్ చిన్నగా వినబడుతోంది. బయటి నుంచి పావురాలు కువకువమన్నట్టుగా పిల్లల చదువు గొణుగుడు వినబడుతోంది. విజిల్ మళ్లీ వినబడుతున్నప్పుడు, వెనక వయిని తీసి సంచీలో పెట్టిన అలికిడి. బకుల్స్ టిక్కుమని పట్టుకున్నాయి. మా బడి మొత్తంమీద వున్న ఏకైక స్టయిలు బ్యాగు అదే. గులాబీ రంగు. పూర్ణలత వాళ్ల నాన్న దాన్ని మస్కట్ నుంచి వచ్చినప్పుడు తెచ్చాడు.

నేను వినకుండా ఉండనన్న ధీమాతో, "లెక్కలు దీసినవా పిలగా," అంది, బయటికి వెళ్లబోతూ.

నా అదుపు లేకుండా జవాబు దానికదే వచ్చేసింది. "ఏ ఇంక రెండు జెయ్యాలె."

రెండు వైపులా మూతి తిప్పుకుంటూ వెళ్లిపోయింది. మూతి ఎందుకు తిప్పడం? పో...రి...!

నిన్న కూడా ముక్కుచెంప కొట్టింది. తెలుగు సారు 'గ్రావము' అర్థమడిగాడు. నేను వినడంలోనే పొరబడ్డాను. చెప్పనోళ్లందరినీ మాకు మేమే ముక్కు చెంప కొట్టుకోమన్నాడు. నాకూ పూర్ణలతకూ పడింది. ముందు నేను కొట్టాలి. గుండె గుబగుబలాడింది. ఆమె దగ్గరికి వెళ్లి, ఆ ముఖం మీద చూపు నిలపడం కష్టమైంది. ఎడమచేత్తో పట్టుకోవడానికి ముక్కు అందలేదు. నర్సయ్య కిసుక్కుమన్నాడు. నా మగతనమంతా లాగులోకి ముడుచుకుపోయినట్టయింది. ఆమె తన నవ్వు పెదవుల్ని బిగించి ముందుకు వంగింది. ముక్కుపుల్ల తాకకుండా ముక్కు పై అంచును పట్టీపట్టనట్టుగా పట్టుకున్నాను. ప్రాణం విడిచి కొట్టడానికి చేతులు రాలేదు. 'తింటలెవ్వారా? అంత సుతారంగా గొడుతున్నవ్,' అన్నాడు సారు. నేను కొట్టానోలేదో, ఛటేల్మని నా ఎడమ చెంప మీద దెబ్బపడింది. పో...రి...!

రెండు పీరియడ్లు వరుసగా కింద కూర్చుని వున్నాను కాబట్టి, చాపగానే కాళ్లకు హాయి అనిపించింది. మధ్యలో ముక్క తెగిన ఎల్ ఆకారంలో ఉన్న బడి మాది. ప్రధానోపాధ్యాయుడి గది అంటూ వేరుగా ఉండదు. అందులోనే పెద్ద బాలశిక్ష పిల్లలు కూర్చుంటారు. మూర్తి సార్ ఏవో సంతకాలు పెడుతున్నాడు. వరండాలో అఆల వాళ్లు ఆఆఆఆ అంటూ అఆ తేడా లేకుండా పలకలు దిద్దుతున్నారు. రెండు, మూడు, నాలుగు, ఐదు తరగతులు ఒక వరుసలో ఉంటాయి. రెండో తరగతికీ హెడ్మాస్టరు గదికీ ముందట ఏర్పడే సందులో హన్మవ్వ మధ్యాహ్న భోజనం వండుతుంది. అటు నుంచి పిల్లలు బయటికి పోకుండా, అలాగే



*పూడూరి రాజిరెడ్డి మొదటి కథ మరణ లేఖలు సాక్షి ఫన్ డేలో అచ్చయ్యింది. ఏడు కథలు రాశారు. 2017లో చింతకింది మల్లయ్య ముచ్చట కథల సంపుటి వెలువరించారు. మధుపం (ఒక మగవాడి ఫీలింగ్స్, 2009), రియాలిటీ చెక్ (కొన్ని ప్రదేశాలు, కొన్ని సమూహాల జ్ఞాపకాలు, 2013) పుస్తకాలు వెలువరించారు. సాక్షి దినపత్రికలో పనిచేస్తున్నారు. నివాసం హైదరాబాదు.*

వంటకు కొంత ఒచ్చేర ఏర్పరచడానికి అక్కడ చిన్న ఎనుగు నాటారు. బడి ముందు ప్రహరీ అంటూ విడిగా లేదు. అంతా మైదానమే. నేను ఐదో తరగతి గదిని చుట్టేస్తూ వెనక్కి వెళుతున్నప్పుడు మా నాలుగో తరగతి పిల్లల్ని కూడా మైదానంలోకి రమ్మన్నట్టుగా కీచుపిట్ట ఊదుతూ చేయితో సంజ్ఞ చేస్తున్నాడు సత్తయ్య సార్. నేను బడి వెనుక ఒత్తుగా ఉన్న పాల సంద్రం చెట్ల దిక్కు నడిచాను. నేను అక్కడికి వెళ్లడమూ పూర్ణలత సర్రున లేచి రావడమూ... ఏది ముందు జరిగింది? ముక్కుపుటాలు గుండ్రంగా తిరుగుతుండగా, పూర్తిగా తెరుచుకున్న కళ్లతో... ఆ రూపం నన్ను భయపెట్టింది. కానీ నన్ను దాటుతుండగా, ఒక సన్నని రేఖ ఆమె కుడిపెదవి మూలగా చెంపపై అంచును తాకుతూ తళుక్కుమంది. అప్పుడే చేసినట్టున్న ఉడుకు తడి నన్ను ఉత్తేజితుణ్ని చేసి, నా లాగు చుట్టు కొలతను పెంచింది. ఆ స్థితిలో నీటిని వదలడం కష్టమే అయ్యింది. కాళ్లమీద, నిక్కరు మీద




చుక్కలు! అట్లా చూస్తే నర్సయ్య మళ్లీ కిసుక్కుమంటాడు. గాలికి ఆరేట్టుగా కాసేపు అటూయిటూ తచ్చాడాను.

దూరంగా వున్న చెరువుకట్ట మీద మేకలు నడుస్తున్నాయి. వాటిని కట్ట చివర కరుచుకోవడానికన్నట్టుగా పైన మేఘాలు పరుగెడుతున్నాయి. గౌండ్లాయన సైకిల్‌కు బింకి తగిలించుకుని ఎల్లమ్మ గుడిదిక్కు పోతున్నాడు. దూరంగా ఏదో డప్పు చప్పుడు వినబడుతోంది. రెండు దువ్వెనలు తోకల్ని కలుపుకుని ఎగురుతున్నాయి. తొవ్వ వెంట ఉండే వాడకట్టు వాళ్లు పిల్లల అరుపుల వల్ల ఒకసారి ఆగి చూసి తమ పనుల్లో పడుతున్నారు.

నేను మైదానంలోకి వచ్చేసరికి ఐదు, నాలుగు తరగతుల్ని కలిపేసి రెండు జట్లు చేశారు. నర్సయ్య ఒక పెబ్బ, రత్నాకర్ మరోదానికి. రత్నాకర్ దిక్కు పూర్ణ ఉంది. ఆయన ఐదో తరగతి. లాగు మీద ఇన్షర్ట్ చేసుకుంటాడు. రింగుల వెంట్రుకలు. పూర్ణకన్నా ఎత్తుగా బలంగా ఉంటాడు. ఎందుకో చెప్పలేను, అతణ్ని ఒకసారి కొట్టగలిగితే బాగుండనిపించింది. పూర్ణ ఖో ఇవ్వడానికి పరుగెత్తి కూర్చున్నప్పుడు ఆమె నిలువు బండపాకురు రంగు లంగా ఒక్కసారిగా గుండ్రంగా అయింది. ఇక్కడ ఒక విడ్డూరం జరిగింది. ఒకసారి పూర్ణకు ఖో ఇచ్చేటప్పుడు, 'మ్మొమ్మొమ్మొ' అని మేక సకిలింపులాగా గుల్లిచ్చి కూర్చున్నాడు రత్నాకర్. ఆ సంజ్ఞకు అర్థం తెలిసిన సత్తయ్య సార్ చేతిలోని కట్టె అసంకల్పితంగా పైకి లేచింది. కొన్ని చుట్ల తర్వాత రత్నాకర్ ఖో ఇచ్చే అవకాశం వచ్చినప్పుడు, వీపు మీద గట్టిగా డొప్ప కొట్టింది పూర్ణ. నడ్డి విరుచుకుంటూ ఉరికాడు రత్నాకర్. మీసాల కింద సత్తయ్య సార్ చిరునవ్వును నేను పోల్చుకోగలిగాను. ఈలోపు డప్పు చప్పుడు పెరిగింది. పిల్లల గోల అంత కంటే మిన్నంటింది. గుడ్డేలుగును ఆడిస్తూ ఒక ఫకీరాయన వస్తున్నాడు. అది ఆట కంటే సంభ్రమమైనది కావడంతో ఆట దానికదే నిలిచిపోయింది. గుడ్డేలుగు మెడకు తాడు కట్టి వుంది. అది ఒక్కోసారి మనిషిలా పైకి లేస్తోంది. పది పైసలిచ్చిన వాళ్లకు దాని బూరు కొద్దిగా పీకిస్తున్నాడు. అది మొందారానికి కట్టుకుంటే దయ్యాలు పట్టవట. నా దగ్గర పది పైసలు ఉండింటే బాగుండనుకున్నాను. వాడకట్టు జనం చుట్టూ మూగిపోయారు. ఆయన్ని పిల్లల వినోదం కోసం అక్కడ కాసేపు నిలబడనీయడమా, చదువుల కోసం వెళ్ల



మనడమా అని మూర్తి సార్, సత్తయ్య సార్ ముచ్చట పెడుతున్నారు. ఉన్నట్టుండి నన్ను గజ్జున భయపెట్టి, 'నువ్వు ఆడుటానికి ఎందుకు రాలేదోయ్,' అని అడిగి, 'ఈయన తలుచుకుంటే ఈ గుడ్డేలుగునే మాయం జేస్తడు,' అన్నాడు నర్సయ్య, ఒక దిక్కు చూపిస్తూ. నలుపు వర్ణంలో వున్న బక్కటి మనిషి. తలకు రుమాలు, చేతుల కమీజు, కుడిచెవుకు కొనుక పోగు, కాళ్లకు మాదిగి చెప్పులు, నోట్లో బీడీ. సిరి దుర్గయ్య! ఈయన గురించి కథలు కథలుగా చెబుతారు. నాకు గుడ్డేలుగు కంటే ఈయనంటేనే ఎక్కువ భయమైంది.

బడి వదిలినాక, నేను ఇంటికెళ్లి దీగుట్లో పంచ పాలలో ఉన్న తాళపు చెవిని తీసుకుని తాళం తీశాను. పుస్తకాల సంచీ తనబ్బీలో పెట్టి, ఇంటెనుక తలుపు తీసి జామ చెట్టెక్కాను. ఎర్రజామ పండ్లు రెండు తెంపుకుని కొమ్మ మీదే కూర్చుని తిన్నాను. దిగివచ్చి, మిగిలిన లెక్కలు తీశాను. పెద్ద చీపురుతో ఇల్లు ఊడ్చి, ఐదు కడుపల మీద నీళ్లు జల్లాను. కాళ్లు ఎగేసుకుంటూ బాయిలోంచి నీళ్లు చేది గోలెం, గంగాళం నింపాను. ఇంటెనుక ఉన్న కనకాంబరాలకూ, టమోటా చెట్లకూ నీళ్లు పోస్తుండగా కుడితి గోళెం మూతను నాకిన శబ్దం రావడంతో వాకిట్లోకి ఉరికాను. బర్ల మంద వస్తోంది. 'అయ్' 'అయ్' అంటూ అదిలింపు మాటలు వినబడుతున్నాయి. కొత్త తలుగు కావడంతో ముడులు రంధ్రాల్లోకి ఈగక బర్రెను కట్టేసుడు కష్టమైంది. రేకుల కింద వున్న ఎండుగడ్డిని మెదంత తెచ్చి దాని ముందేశాను. కొరికీ కొరకనట్టుగా కొరికింది. ఈలోగా మాగి పొద్దు గూట్లో పడింది. ఇంటి పక్కనే వున్న మూడు చింతచెట్ల మీద కొంగల గుంపులు వచ్చి వాలుతున్నాయి.

"దీపం ముట్టియ్యలేదాయే నాయిన," అంటూ పెద్ద దర్వాజలోంచి అవ్వ కేక వినబడింది.

కాళ్లు కడుక్కోవడానికి నీళ్ల ముంత పట్టుకెళ్లి ఇచ్చి, చేతిలోని అడ్డగుల్ల అందుకున్నాను. దాన్ని గడంచె కింద పెట్టాను. నట్టింటి దీపంలో నూనె లేదని చూసి, అర్రలోని గ్యాసునూనె డబ్బా తెమ్మంది. అర్ర చిమ్మచీకటిగా ఉంటుంది. లోవల దుర్గయ్య కూర్చుంటే! 'కావుదనపోళ్లు భయపడుతారు బిడ్డా!' అని అవ్వ అనకముందే, కళ్లు మూసుకుని రక్కుమని పట్టుకొచ్చి తలుపేశాను. డబ్బాకు మూతగా పెట్టిన కున్నె కింది సగభాగం నొక్కుకుపోయింది. ఈలోగా పొయ్యిగోడ మీద ఉన్న గౌర, దీపం రెండూ తెచ్చింది అవ్వ. "ఆకిట్లది గూడ తేపో బిడ్డా.' కిరోసిన్ను ఏక ధారగా సన్నగా జాగ్రత్తగా వంపుతున్నప్పుడు ఆ వాసనకు నా ముక్కు విప్పారింది. అవ్వ దగ్గర గుంజుకుని అగ్గిపుల్ల ముట్టించాను, బర్రుమనే వెలుగు చప్పుడును వదులుకోవద్దని. చిన్నపీట వేసుకుని, దాని మీదకు ఎక్కి చెమ్మమీద దీపం పెట్టాను. ఎసరు పెట్టుటానికి దీపం తీసుకొని అవ్వ సాయమానులోకి పోయింది. నేను వాకిట్లో దీపం పెట్టుటానికి పోతున్నప్పుడు గుడుగుడు మోటార్ ఆగింది. మనుషుల్ని పోల్చడానికి చేతిలోని వెలుగు వెంటనే చాలలేదు. పూర్ణలత! ముంగట వాళ్ల నాన్న గంగరాజం. అట్టకు అట్ట ఉంటాడాయన. రంగు లుంగీ మీద జబ్బల రంగు బనీన్. నా సంగతి ఏమన్నా చెప్పిందా? పెండ తట్ట ఎందుకు తెచ్చినట్టు?

"ఏమల్లుడూ," హుషారుగా మందలించాడు గంగరాజం. ఆ వరుస తర్కం అర్థం కాలేదు. 'ఆ మామ' అనడానికి నోరు చాలక, పూర్ణ వైపు చూశాను. ఆ పలకరింపు పట్ల సమ్మతి ఏమీ ఆ ముఖంలో కనబడలేదు.

గడ్డిమోపు ఎత్తుకొని సరసరా వస్తున్న నాయిన, ఒకసారి ఆగి, తలను తిప్పి మరోసారి నిర్ధారించుకున్నట్టుగా చూసి, "గంగరాజమా, అగో ఎట్లనో గిటు



తొవ్వ వడ్డది,'' అంటూ నడుస్తూ రేకుల కింద మోపును ఎత్తేశాడు. పగ్గం విప్పి, బర్రెకు అందులోంచి సగం వేశాడు. బర్రె ఎంత ఇష్టంగా తింటున్నదన్నది దాని వసవస చప్పుడులో తెలుస్తోంది. తన జవాబుకు నాయిన చెవులు సిద్ధమయ్యాయని నమ్మకం కుదిరాక, "సంటిదానికి ఏదో లెక్కల కాపి గావాన్నంటే...'' అని మింగేశాడు గంగరాజం.

నెత్తిమీద పడిన గడ్డిపోచలను తువ్వాలతో దులుపుకుంటూ, "కొన్ని మంచినీళ్లు దేపోరా,'' అన్నాడు నాయిన. ఈ ముందటి అలికిడి ఏమిటో చూద్దామని కడపదాకా వచ్చిన అవ్వ, ఈ మాట విని మళ్లీ వెనక్కిపోయింది. తిరిగొచ్చి, ఇత్తడి చెంబు నాయినకిస్తూ, పూర్ణ చేతిలో వున్న పెండతట్టను చూసి, 'గుర్రాలకు గుర్రాలు మీ అవ్వాబిడ్డ; మందెనుక పోక పోయిన్రేమే' అంది. ఎటూ జవాబు ఆశించని ప్రశ్నే అన్నట్టుగా, పూర్ణ దానికి ఏ స్పందనా కనబరచలేదు. "ఇంట్లేదో అలుకువూత వుందక్కా,'' చెప్పాడు గంగ రాజం.

ఒక గుక్క నోట్లో పోసుకొని, పుక్కిలించి ఉమ్మి, గడగడా తాగి, చెంబు అవ్వకిచ్చి, బనీను జేబులోంచి 'నెక్లెస్ దాగుతవా' అంటూ గంగరాజానికి ఒకటి ఇచ్చి, తాను ముట్టించి, అడిగాడు నాయిన, "మల్లేడన్న ఎడ్లు జాడ దీత్తివా?''

వాళ్ల రెండు కోడెలు ఈమధ్యే ఉన్నయి ఉన్నట్టే కొట్టంలో కూలబడి చచ్చిపోయినై. ఇంకా దుక్కులు కూడా పడనివి. వట్టెంల అంగడిలో మూడు వేల రూపాయలు పెట్టి కొనుక్కొచ్చిండని చిత్రంగా చెప్పుకున్నారు. దానికి సమాధానం కూడా అందులోనే ఉన్నదన్నట్టుగా, అందుకే ఆ ప్రయత్నం చేయలేదన్నట్టుగా, "ఎవని సూపో పడింది బావ; ఏం మంచిగ లేదు'' అన్నాడు గంగరాజం,

"సూపుగాదు మన్నుగాదు తియ్యి. రోగం,'' అని కొట్టేస్తూ, "మల్ల వోతవా ఉంటవా?'' అడిగాడు నాయిన.

"ఏమున్నది బావా ఈడ?'' గంగరాజం మాటలో నిరాశ.

"అన్నా, ఏదో తిరం జేసుకోవాల్నే'' అంటూ, పూర్ణ దిక్కు చేతు పెట్టి, "ఇది ఇంతున్నప్పటి నుంచి వోవడితివి, రెండేండ్లయితే పెండ్లికి ఎదుగుతది,'' అన్నది అవ్వ. అక్కడితో ముగియలేదన్నట్టుగా మళ్లీ దీర్ఘం తీస్తూ, "పేతికడుపు కోసం ఎన్ని కట్టాలు వడాలె మనిషి'' అంది.

మస్కట్ వీజాలు, అక్కడి బతుకులోకి పెద్దవాళ్ల సంభాషణ మళ్లడంతో, మా పాత్రలకు ఒక చైతన్యాన్ని కల్పిస్తున్నట్టుగా, "ఆనిగెపు పిందె వండుకుంటారె పోరి,'' అని పూర్ణను అడిగి, "అడ్డగుల్లలున్నది సోడుపో బిడ్డా,'' అని నాతో అంది. నాకు అట్లా పూర్ణ ముందు పనిచెప్పడం చిన్నతనం అనిపించింది. అడుగు కదలక పోతే నేను భయపడుతున్నాననుకుని, "బుజ్జి, నువ్వు వోయె ఎనుక,'' అంది. ఇదింకా మానం పోయే మాట.

నట్టింట్లోని దీపం పట్టుకుని చంకలోకి పోయాము. నేను వంగడానికి వీలుగా నా చేతిలోంచి తను దీపం తీసుకుంది. అడ్డగుల్లలో రెండు ఆనిగెపు కాయలు, ముళ్ల తెల్లవంకాయలు, కొద్దిగా ఉల్లి ఆకు, కొత్తిమీర, పచ్చిమిరపకాయలు ఉన్నాయి. పెద్దది చేతికిచ్చాను. బయటికి వచ్చాక, తను పెద్ద పీట మీద కూర్చుంటూ, 'నేను సంతకం పెట్టుడు నేర్చుకున్న,' అంది, చిన్నపిల్లగా గొంతును ధ్వనింపజేస్తూ. ఆ ప్రదర్శనకు వీలుగా నేను చిత్తు కాపీ, పోంటీన్ పట్టుకొచ్చాను. దీపం పీటమీద పెట్టాను. పోంటీన్ తీసుకుని కాపీ మీదకు వంగింది. పొద్దుటి బడికి భిన్నంగా లేత పాలపిట్ట రంగు గగ్గెర వేసుకుంది. రెండు జడలకు బదులుగా వదులుగా ఒంటి జడ వేసుకుంది. ఒక కాలును కిందకు వేలాడేసి, ఇంకో

కాలును పీట మీదే ముడుచుకుని కూర్చుంది. పాదానికి మామిడిపిందెల గొలుసు కనబడుతోంది. ముందుకు వంగినప్పుడు మెడలోని గొలుసు ఊగింది. ముందుకు పడిన ఎఱ్ఱరంగు రిబ్బన్ పువ్వు జడను వెనక్కి వేసుకుంది. ఆ గదువ, ఆ కళ్లు, ఆ మెడ, ఆ నున్నటి చెంపలు... కూర్చున్న మేరా వెలుగు ఇస్తున్న ఒక దివ్యకన్యలా కనబడింది. పెద్ద గుడ్డేలుగు బుజ్జి కుందేలుగా మారిపోయినట్టయింది. నా శరీరంలోకి కొత్త తీపు ఏదో చేరినట్టయింది. కనీసం ఇలా అని తాకితే తప్ప దేహాన్ని నిభాయించుకోలేనంత ఆవేశం తన్నుకొచ్చింది. భూమ్మీద అది ఎప్పటికీ చెరిగిపో దన్నంత ధీమాగా జి. పూ..ర్ణ..ల..త అని ఇంగ్లీషులో రాసింది. సంతకం అంటే ఇంగ్లీషులో స్పెల్లింగ్ తెలియ డమే. బయట్నుంచి, 'అటే వోతిరేమో' అంటోంది అవ్వ.

నేను దీపాన్ని చేతిలోకి తీసుకుని, చెమ్మ దగ్గరకు వెళ్లి, నిక్కి, దానిమీద పెట్టబోతుంటే వెనకే వచ్చిన పూర్ణ తన చేతులోకి తీసుకుని అక్కడ పెట్టింది. అప్పుడు తను పూర్తిగా నా వెనక. ఆ దేహపు మృదుత్వం వెన్నుకు తెలుస్తోంది. ఏం చేయాలో తెలీని గిలగిల. మల్లెపూల పరిమళం చుట్టేసినట్టు, రంగుల రాట్నం దిగుతున్నప్పుడు నడుము దగ్గర జివ్వున లాగేసినట్టు. 'వారీ,' నాయిన కేక.

*

చీకటి ఒక శబ్దంగా ఆవరిస్తోంది. నేను నిద్రలోకి జారుతున్నాను. 'ఇంట్ల నూనెలేదు; రేపు నువ్వులు గానుగు పట్టిచ్చుక రావాల్నయ్యా,' అంటోంది అవ్వ. మారుతున్న బీడీ వెలుగు దిశను బట్టి నాయిన నోరు ఎక్కడుందో తెలుస్తోంది. కుక్క ఎక్కడో మొరుగు తోంది.

పూర్ణ జడను పట్టుకుని నేనేదో కొండ ఎక్కు తున్నట్టూ, పెద్ద గుహలోకి పాకుతున్నట్టూ, ఉప్పుమొగ్గ రుచి ఏదో కొత్తగా తెలుసుకున్నట్టూ, హఠాత్తుగా దుర్గయ్య గుడ్డేలుగులాగా ఉరికొస్తున్నట్టూ, గంగ రాజం ఎద్దులాగా పారిపోతున్నట్టూ... భయంతో తెలివి వచ్చింది. ఉట్టిమీద పెట్టిన సత్తుగిన్నె చందమామలా మెరుస్తోంది. పెద్దపీట మీద అవ్వ, నాయిన ఒక భంగిమలో ఉన్నారు. మళ్లీ అటే కళ్లు మూసుకున్నాను. చిమ్మెటల రొద వినబడుతోంది. భూమంతటా ఉన్నది కప్పలే అన్నట్టుగా బెకబెకమంటున్నాయి. కొమ్మల మీద నిద్రలో పట్టుజారిన కొంగ రెక్కల చప్పుడు. కుక్కలు ఆగకుండా మొరుగుతున్నాయి. పెద్ద పిట్ట ఉండుండి కూస్తోంది.

"లెవ్వురా నాయినా, గా దుర్గయ్య తాతను ఎవరో సంపిర్రట బిడ్డా," మా అవ్వ బొచ్చె కొట్టుకో వడంతో మబ్బుల్నే తెలివైంది.

ఏ దుర్గయ్య తాత? అదెవరో మా అవ్వ నోటి నుంచే వినక్కర్లేకుండా, వాకిట్లోకి వెళ్తే అప్పటికే చాలామంది నోళ్లల్లో నానుతోంది. సిరి దుర్గయ్య!

నిద్రపోయినట్టే వండుకున్నాడంటే... బనీను మీద నెత్తుటి మరకలు ఉన్నాయంటే... బోర్లా బొక్కల పన్నట్టు శవం ఉందంటే... కుడిపక్క మీద పండబెట్టినట్టు ఉన్నదంటే... ఒంటి ముసలోణ్ని చంపుటానికి చేతులెట్లొచ్చినయంటే... మంత్రకాణ్ని చంపింది ఎవరైనా ఆరునెల్లకు మించి బతుకరంటే...



ఇంట్లకేలి ముసలిదాని వాపితి నగలు కూడా మాయ మైనాయంటే... పైసల కోసమే ఈ పని చేశారంటే... ఎన్నో తీర్లుగా ఆ చావువార్త మా ఊరి గాల్లో వ్యాపించడం మొదలుపెట్టింది. వాకిళ్లు ఊడ్చే ఆడవాళ్లు చీపుళ్లను కాళ్లకు ఆనించుకుని ముచ్చట్లు పెట్టడం మొదలుపెట్టారు.

అంబటాళ్ల వరకు ఖాకీ లాగులు, ఎర్ర టోపీలు, లాఠీలతో పోలీసులు చాలామంది దిగారు. ఎప్పుడో ఒకసారి వచ్చే సోమరి వ్యాన్ తప్ప తెలియని మా ఊరి మట్టిరోడ్డు ఈ రయ్యి రయ్యి జీపులతో దుమ్ము రేగింది. 'చంపిందెవరో మీకు తెలియకుండా వుండ' దని పెద్ద మనుషులందరినీ పిలిపించారు. ఎదురు మాట్లాడిన వాళ్లకు దెబ్బలు పడినై. ఊళ్లో వయసుకు వచ్చిన ప్రతి మగవాడినీ పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించారు. కొందరిని అక్కడే కొట్టారు. కొందరిని వెంట వేములవాడ తోలుకుపోయారు. వాళ్లకు స్టేషన్లో రోకలిబండలు ఎక్కించారని చెప్పుకున్నారు. తెల్లారి తిరిగొచ్చినవాళ్లు కొందరు కుంటుతూ నడుస్తూ కనిపించారు. పోలీసులకు దొరక్కుండా ఉండేందుకు చాలామంది చుట్టాల ఊళ్లకు పారిపోయారు. ఎన్నడూ మా అమ్మమ్మ ఊళ్లో నిద్ర చేయడం ఎరగని మా నాయినను కూడా బలవంత పెట్టి ఇంటెనుక పిల్లబాట నుంచి తోలింది అవ్వ. మా బడి బందు పెట్టారు. ఊళ్లో చేను చెలకల పనులు ఆగిపోయినై. ఊరి మీది మంద పోలేదు. కొట్టాల కాడికి ఆడవాళ్లే వెళ్లి ఎడ్లకు నీళ్లు పెట్టొచ్చారు. మబ్బుల రాట్లు కొట్టకపోవడంతో పొలాలకు నీళ్లు అందలేదు. ధోవతి కట్టుకున్న మగమనిషంటూ ఊరిలో కనబడలేదు. మూడు దినాల పాటు ఊరు ఊరంతా గత్తర లేచినట్టయింది.

నాలుగోరోజు గంగరాజం లొంగిపోయాడు. మంత్రమేసి తన ఎడ్లను చంపినందుకే ఊరిమీది పీడైనా విరగడవుతుందని ఆ పని చేశానని ఒప్పుకున్నాడు. 'నా కొడుకు ఉప్పు వెట్టి బండ మీద కత్తి నూరుతుండంగ నా కళ్లతో నేను జూసిన,' అని వాళ్ల నాన్నే స్వయంగా పోలీసులకు చెప్పొచ్చాడట. ఆ చెప్పేముందు, 'ఊళ్లె ఇంతమంది కలకల దలిగితే మనకు మంచిది కా,'దని కొడుకును బాగా బుదురకిచ్చిండట. 'నిన్ను ఎల్లకాలం లోపల ఉంచుతనా బిడ్డా? మన ఇల్లూ చేనూ అన్నీ అమ్ముకచ్చయినా సరే నిన్ను ఇడిపిచ్చుకత్తా; నువ్వు లేని ఇంట్ల నేను మాత్రం బతుకుతనా,' అన్నాడట.

తెల్లారి నర్సయ్య మా ఇంటికచ్చి, 'నీకూ పూర్ణకూ ఏదో ఉండటగదనోయ్,' అన్నాడు. ప్రాణం పోయినంత పనైంది. వీరనుమాండ్ల స్వామీ, గంగరాజం ఎప్పటికీ జైల్లోనే ఉండాలని మొక్కుకున్నాను.

కొన్ని రోజులు ఊరి ముచ్చట్లన్నీ గంగరాజం చుట్టే తిరిగినై. కానీ ఆ తర్వాత కేసు ఏమైందీ, ఎంత దూరం పోయిందీ ఎవరికీ తెలియదు. దుర్గయ్యకు భార్యాకొడుకులూ బిడ్డలూ ఎవరూ లేకపోవడంతో పట్టిచ్చుకున్నవాళ్లు లేకపోయారు. అట్లాంటి ఒక హత్య జరిగిందని ఊరే మరిచిపోయిన కొన్ని నెలల తర్వాత గంగరాజం మళ్లీ ఊళ్లో అదే గుడుగుడు మోటార్ మీద తిరగడం మొదలైంది. ఆ చప్పుడు వినబడ్డప్పుడల్లా నా గుండె, గాలి ఊదినట్టుగా ఉబ్బుతుండేది.

ఇట్లాంటి రోజుల్లో ఒక విశేషం జరిగింది. ఊరి పెద్దమనుషులందరూ గంగరాజంను మర్రి కిందికి పిలిపించారు. పెద్ద పంచాయితీ జరిగింది. అయింది అయిపోయిందని కొందరూ, ఎట్లయిపోతదని మరికొందరూ...

"నువ్వేదో కడుపుల వెట్టుకున్నవ్, మనిషి పాణం దీసినవ్. ఆ పాపం పుణ్యం దేవుడే జూత్తడు. బంగారం ఎందుకు ముట్టినవురా? దీనికి నీకు దోషం అంటుకున్నది," అని పెద్దమనిషి బక్క మల్లయ్య అన్నప్పుడు గంగరాజం ముఖం నల్లగైందట. దొంగతనం ఆలోచన ముందు లేదట. ఎటూ చంపేశాను కాబట్టి నగలుండి ఏం చేస్తాయనుకున్నాడట.

ఆ సాయంత్రమే డప్పు కొట్టి చాటింపు వేయిం

చారు, గంగరాజం కుటుంబాన్ని వెలి వేస్తున్నట్టు. అట్లాంటి మాట వినడం నాకు కొత్త. ప్రతి కులాన్నీ పేరు పేరునా హెచ్చరించారు. గంగరాజం ఇంటికిగానీ చేనుకుగానీ ఎవరూ పనికి పోవద్దు; మీరినోళ్లకు ఇన్నూరు రూపాయల జరిమానా! మంగలోళ్లు క్షవరం చేయొద్దు; చాకలోళ్లు బట్టలు ఉతకొద్దు; మాది గోళ్లు తాళ్లు పేనొద్దు, చెప్పులు కుట్టొద్దు; కమ్మ రోళ్లు కొడవళ్లు చరుచొద్దు; వడ్లోళ్లు నాగండ్లు పెట్టొద్దు; అవుసులోళ్లు నగ ముట్టొద్దు; బాపన్లు ముహూర్తాలు పెట్టొద్దు...

అప్పట్నుంచీ పూర్ణ బడికి రావడం మానేసింది. ఒకేసారి ఎంతో దగ్గరగా వచ్చి మళ్లీ అంతే దూరంగా జరిగిపోయినట్టయింది. గుడుగుడు చప్పుడు ఒక ట్రెండుసార్లు వినబడి ఆగిపోయింది. వడ్లు దంచు కునుటానికి కుదురు కావాలని పూర్ణ వాళ్లమ్మ మున్నూరోళ్ల భూమవ్వను అడిగిందట. ఆమె ఇచ్చిందో లేదో! చింతపండు కొట్టుటానికి గూటం కావాలని తెనుగోళ్ల కనకవ్వను అడిగిందట. ఆమె ఇచ్చిందో లేదో! నల్ల నువ్వులు నాగులకు గావాల్నని పల్లెమీది వజ్రవ్వను అడిగితే, ఆమె ఇచ్చిందో లేదో! గంగరాజం కుటుంబం మళ్లీ పొలాల కాడి సద్దుల ముచ్చట్లలోకీ, మా బడిలో ఒంటేళ్లు పోసేప్పటి మాటల్లోకీ చొచ్చు కొచ్చింది.

జెండావందనం రోజు మా దండు ఊరి బజా ర్లన్నీ తిరిగినప్పుడు, పూర్ణ కనబడుతుందేమో అని చూశాను. తను ఉంటే పాడేది. వాళ్ల వాడకట్టోళ్లందరూ ఇండ్ల ముందు నిలబడ్డారుగానీ వీళ్లు మాత్రం కనబడ లేదు. తలుపులు వేసి వున్నాయి. అలుకు జల్లక వాకిలి పొక్కిలి పొక్కిలి అయింది. ఇంటి ముందటి మల్లెచెట్టు ఎండిపోతోంది.

కొన్ని రోజుల తర్వాత అవ్వ నన్ను ఎందుకో బడికి పోవద్దంది. 'పూర్ణవ్వ రాయేశ్వరాలు' అయిందట! అదేమిటో తెలియకపోయినా కొంచెం తెలిసినట్టుగా కూడా అనిపించింది. అదేమిటో ఎవరినీ అడగకూడ దని కూడా ఎందుకో ముందే తెలుసనిపించింది. వెళ్లేముందు, 'తండ్రి జేసిన తప్పుకు బిడ్డకు ఎందుకు శిచ్చ?' అని నాయినతో అవ్వ అంటుండగా మాత్రం విన్నాను. నా వరకు ఇది ఊరి మీద తిరుగుబాటులాగా కనబడింది.



అవ్వతోటి పూర్ణ వాళ్ల ఇంటికి పోయాను. గంగ రాజం వాళ్ల నాన్న వాకిట్లోనే గొంగడి మీద కూర్చుని చుట్ట తాగుతున్నాడు. గంగరాజం మూలకు కింద కూర్చున్నాడు. ఆయన్ను చూస్తే నాకు బుగులేం కాలేదు. మేము వెళ్తూనే తలెత్తి, పోల్చుకున్నట్టుగా తల పంకించి, కుడిచేతును లోపలికి చూపించాడు. నేను ఇంట్లోకి రాకుండా కడపలోనే నిలబెట్టింది అవ్వ. ఇంట్లోకి వెళ్తూ, గాలికి మూసుకున్న తలుపు రెక్కను పూర్తిగా తెరిచినప్పుడు పూర్ణ బయటికి చూసింది. ఒక ఆశ్చర్యం, సిగ్గుతోపాటు, లోపల అణిచిపెట్టిన నవ్వు ముఖమంతా వ్యాపించింది.

పాత చాప మీద కూర్చోబెట్టి వుంది. విరబోసిన తల. ముఖానికి పసుపు. పెద్ద కుంకుమబొట్టు. కొత్త కాంతిని నింపుకున్న కళ్లు. కొత్త మెరుపు అద్దినట్టుగా దేహం. ఇల్లు కోల్పోయిన మొత్తం వెలుగంతా ఆమె ముఖంలో ఉంది. నువ్వులు కలిపిన బియ్యం, కుడుకలు, పసుపు, కుంకుమ ఉన్న తపుకు అవ్వ ఆమె ముందు పెట్టింది. పసుపు అద్దిన తెల్లబట్టను చీరలాగా చుట్టిన బొమ్మ ఏదో చేతిలో పెట్టింది. పూర్ణ తల వంచుకుంది. ఆ లోక నియమాలు వేరుగా ఉన్నట్టూ, అక్కడ ఎలా ప్రవర్తించాలో తెలియనట్టూ అయిపో యింది నా స్థితి. ఉన్నట్టుండి ఒక రకమైన దేవడం కడుపులో మొదలైంది. పూర్ణకు నేను చెందని మనిషి లాగా, ఆమె ముందు నేను పసిపిల్లాడిలాగా... తనను

తేరిపార చూడటం వెగటుగా అనిపించింది. అవ్వ బయటికి వచ్చి, తాను పోసుకొచ్చిన తవ్వెడు నువ్వుల పొద్దోతిని గంగరాజంకు ఇచ్చినప్పుడు, 'అక్కా' అని ఆయన బావురుమన్నాడు. ముసలాయన ఒకసారి కొడుకువైపు చూసి, నోట్లోంచి చుట్ట తీసి, పందిరి వైపు ముఖం పెట్టి కళ్లు మూసుకున్నాడు. సాగదోలుటానికి వచ్చిన పూర్ణ వాళ్లమ్మ కళ్లు తుడుచుకుంది. నేను మాత్రం వెనక్కి చూళ్లేదు. అప్పుడు చూడకుండా వదిలేసిందే చివరి చూపు అని నాకు తెలియదు.

ఆ తర్వాత ఒక రాత్రెప్పుడో నలుగురికి నలుగురు ఊరు విడిచి వెళ్లిపోయినట్టు తెలిసింది. నిజామాబాద్‌లో స్థిరపడ్డారనీ, ఇక్కడ మిగిలి వున్న పొలం అమ్మేశారనీ, ముసలాయన జరిగిపోయిండనీ, గంగరాజం మళ్లీ ఎలాగో మస్కట్ పోయిండనీ, పూర్ణకు పెళ్లయిపోయిందనీ... అట్లాంటి కొన్ని మత లబుల తర్వాత వారి ఊసు వినిపించకుండా పోయింది.

ఇన్నేళ్లు గడిచినా పూర్ణను నేను మళ్లీ చూడలేదు. వాళ్ల ఇల్లు మాత్రం అలాగే వుంది. దాన్ని వాళ్లు అమ్మనూలేదూ, ఎవరూ కొనే సాహసమూ చేయలేదు. ఎప్పుడైనా పనుండి వాళ్ల వాడకట్టు వైపు పోయినప్పుడు మాత్రం, ఇంటి ముందరి మల్లెచెట్టు నిండుగా విరబూసినట్టూ, లోపలి నుంచి పూర్ణ అంతే నిండుగా నవ్వుతూ నన్ను ఆహ్వానిస్తున్నట్టూ మాత్రం అనిపిస్తుంటుంది.



YOUR DAY ... YOUR VISION

Razberry's
Making Moments Memorable

Weddings • Sweet 16
Social Events • Corporate Events

\Razberrys.Banquet.center

834 State Rt 12
Flemington, NJ, 08825
908-782-2379 • 908-399-9459
www.razberrys.net

# కొసరి పాటల కొసరాజు



❖ చంద్రహాస్

## నవరాత్రి మంచి మనసులు మూగమనసులు

***కొసరాజు పేరు వినగానే రైతుజీవితదర్పణాలవంటి గేయాలు, తాత్వికగీతాలు, అజరామర హాస్యగీతాలు, ఇంకా వందలాది పల్లెటూరిపాటలు, జానపదగీతాలు, ప్రబోధగీతాలు సినీ సంగీత ప్రియులకు జ్ఞాపకానికి వస్తాయి.***

***కొసరాజు రాఘవయ్య గారిని తొలుత సినీరంగానికి తన 'రైతుబిడ్డ ' సినిమా ద్వారా పరిచయం చేసినవారు గూడవల్లి రామబ్రహ్మంగారు. మలిప్రవేశం, చాలా కాలానికి 'పెద్దమనుషులు ' సినిమాతో గానీ జరగలేదు.'పెద్ద మనుషులు', ఆ తర్వాత 'రాజూ పేద' పాటల విజయం, 'రోజులు మారాయి' సినిమాకు దారి తీసాయి. 'రోజులు మారాయి' అఖండ విజయంతో కొసరాజు సినీరంగంలో స్థిరపడ్డారు.***

***మరో మూడు దశాబ్దాలపాటు, అంటే జీవించి వున్నంతకాలం ఆయన పాటలు వ్రాసినా ప్రథమార్థంలో ప్రధానంగా 1970 ప్రాంతాలవరకూ వచ్చిన కొసరాజు పాటలకు ఉన్న విస్తృతి, వైవిధ్యం, నైగనిగ్యం ఆయనను 'జానపద కవిసార్వభౌమ' బిరుదానికి అర్హుణ్ణి చేసాయి. ఆ పాటలలో మరికొన్నింటిని ఈ వ్యాసంలో చూద్దాం.***

**1**

పోయిన సారి పియేపీ వారి సినిమాలలోని కొన్ని పాటలను చూశాం. 1966లో వచ్చిన పియేపీ వారి నవరాత్రి సినిమా నటనపరంగా నాగేశ్వరరావుకు, సావిత్రికి గొప్ప సినిమా.

సినిమా ప్రారంభంలో నాయిక రాధ (సావిత్రి) ఇష్టం లేని పెళ్లి తప్పించుకోవాలని దసరా నవరాత్రి రోజులలో ఇంటిలో నుంచి పారిపోతుంది. ఆమెకు వరుసగా తొమ్మిది రోజులూ తొమ్మిదిమంది అగంతకులు (అన్ని పాత్రలూ నాగేశ్వరరావు పోషించారు) తారసపడతారు.

అందులో ఒక వ్యక్తి ఒక భాగవతుల బృందానికి నాయకుడు. ఈమె వారికి తారసపడిన సమయంలో ఆరోజు సాయంత్రం (నవరాత్రి ఏడోరోజు) ఆటకు హీరోయిన్ లేక వాళ్లందరూ కంగారుపడుతూ ఉంటారు. అవసరంగా కాళ్లావేళ్లాపడి రాధను బ్రతిమాలితే 'సతీసావిత్రి' ప్రదర్శనలో సావిత్రిగా ఆమె నటించాల్సివస్తుంది. ఆ ప్రదర్శన కోసం కొసరాజు వ్రాసిన అరుదైన ఈ పాట సాంతంగా, శాంతంగా అవలోకించండి.

సినిమాల కోసం విశేషంగా బుర్రకథలు రచించిన కొసరాజు హరికథలు, వీధినాటకాలు, యక్షగానాలు, జముకుల కథ, పగటివేషగాళ్ల పాట మొదలైనవి కూడా సార్థకంగా వ్రాసి జానపద కళారూపాల సాహిత్యంపై తన ప్రభుత్వాన్ని చాటుకున్నారు. ఈ అపురూపమైన 'సతీసావిత్రి' పాట ప్రక్రియాపరంగా ఒక వీధిభాగవతం. బహుశా ఆయన వ్రాసిన ఏకైక వీధి భాగవతం కావచ్చు.




వీధి నాటకం, వీధి భాగవతం యక్షగానాల్లోని రూపాలే అని నిఘంటువులు చెప్తాయి. కాని ఈ మూడు కళలకు ఉన్న తేడాలు చూడాలంటే రహస్యం సినిమాలోని మల్లాదివారి క్లాసిక్ 'గిరిజా కల్యాణం' యక్షగానం, ఉమ్మడి

రాజాధిరాజ శ్రీమాన్ మహారాజ
సత్యవంత మహారాజు వేంచేయు విధంబెట్టిదనినా
విధంబెట్టిదనినా ఆ ఆ ఆ ఆ ఆ
వంతలు: దాముడు దంగ దింకుతంగ దిన్న జైకుడి
జైకిటకిటతక
చందారీ కుందారీ కూకూజగ్గా కుందారీ కూకూజగ్గా
కుజగ్గా
ధిణకుధిత్తై ధిణకుధిత్తై ధిణకుధిత్తై
(సత్యవంతమహారాజు ప్రవేశం)
రాజు: రాజూవెడలే సభకూ సత్యవంత మహరాజూ
వెడలే సభకూ
తధిగిణతోం తధిగిణతోం తధిగిణతోం
రాజు, వంతలు: రాజువెడలే రవితేజములలరగ
రాజువెడలే రవితేజములలరగ
రాజువెడలే రవితేజములలరగ
రాజువెడలే రవితేజములలరగ
రాజువెడలే రవితేజములలరగ
వందిమాగధులు ముందు నడవగా
రాజూవెడలే సభకూ
కుడియెడమల ఢాల్ కత్తులు మెరయగ
కుడియెడమల ఢాల్ కత్తులు మెరయగ
తా ధిత్తై ధిత్తా తకిట ధిత్తై తకిటధీం
కుడియెడమల ఢాల్ కత్తులు మెరయగ
కుడియెడమల ఢాల్ కత్తులు మెరయగ
కుడియెడమల ఢాల్ కత్తులు మెరయగ
దండి యోధులకు గుండె ఝల్లుమన
రాజూవెడలే సభకూ
రా.: అహో మై సేవకా
వం.: ప్రభూ
రా.: ఈ కొలువుకూటముకు సభాసదులందరూ
విచ్చేసి యున్నవారా
వం.: అందరూ వచ్చియున్నవారు ప్రభూ
రా.: గురు, పురోహిత, రాజవైద్య, విషవైద్య,
ప్రాణవైద్య, స్వర్ణకారక, చర్మకారక, పరిహాసక
అఖిల జనంబులునూ విచ్చేసియున్నవారా
వం.: అందరూ వచ్చియున్నవారు ప్రభూ
రా.: దేవర మునసబుగారున్నూ, కరణంగారున్నూ
కూడా విచ్చేసియున్నవారా
వం.: వారిద్దరునూ వచ్చియున్నవారు ప్రభూ
రా.: పాతూరి బుజ్జి వెంకమ్మగారుకూడా
విచ్చేసియున్నవారా
వం.: ఆ తల్లి కూడా వచ్చినది ప్రభూ
రా.: అటులైన మదీయ సింహాసనంబెద్దిరా
వం.: ఇటు దయచేయుడు, ఇచటనే యున్నది
(రాజు సూత్రధారులతో నెమ్మదిగా) రమ్మను
రమ్మను (సావిత్రి ప్రవేశం)
సా.: రంగూరంగూల చీరె సింగారముగాగట్టీ వచ్చేనే...
వం.: వచ్చేనే...
సా.: రంగూ రంగూల చీరె సింగారముగా గట్టీ
కులుకుతూ వచ్చెనయ్యా - వచ్చెనయ్యా
వందానం చేసేనయ్యా
ఆ - సభాకూ వందానం చేసేనయ్యా
కరకంకణములు ఘల్లున మ్రోయగ
కన్నుల నిగ నిగ కాటుక మెరయగ
కులుకుతూ వచ్చేనయ్యా
వచ్చేనయ్యా వందానం చేసేనయ్యా
వం.: ఆహా వచ్చెనయ్యా సభకూవందనం చేసెనయ్యా
రా.: తజ్జోం తకజోం తకధిమి
సా.: ధిత్తోం దిగితోం దిగితక
రా.: తత్తళాంగుతక ధిమితకధిమితక
సా.: గిడతక గిడతక
రా.: ఝుణుతక ఝుణుతక
ఇద్దరు: తధిత్తకఝుణుతా తకధిత్తఝుణుతా తళాంగు
తకఝుణుతా
సా.: ఏవే ధార్మీ
వం.: అమ్మా
సా.: అదేవిటనగా
వం.: టనగా
సా.: అశ్వరాజ పుత్రికనగు నేను మదీయ ఉద్యాన
వనంబున ఒంటరిగా విహరించుచుండ
వం.: చుండ
సా.: ఒక సింహరాజంబు నాపై హుంకరించి
లంఘించు సమయమ్మున



వం.: ఓయమ్మో

సా.: పొంచి తిలకించీ దానిని వధించీ నన్ను రక్షించిన ఆ వీర పురుషుం డెవ్వరై యుండనోపు?

వం.: ఆ వీర మగ పురుషుం డెవ్వరై యుండనోపు?

సా.: మంచిది పోయి వెదకి చూచెదన్ గాక

(డ్రెస్సు మార్పుతో సత్యవంతుని ప్రవేశం. నిద్ర పోవుట... గురక పెట్టుట. సావిత్రి సత్యవంతుని సమీపించి)

ఆహా యీనే నన్ను కాపాడిన ఆ మహావీరుడు. ఈతడు నిద్రించుచున్నపుడే యింత నీటు చూపుచున్నాడే- మేల్కొన్ననో... అయ్యో.

ఇంద్రుడే యగునో... నో
చంద్రుడే యగునో నో నో నో ఓ ఓ ఓ
మరులు ఉట్టించు నవ-
మన్మధుండగునో నో... ఓ ఓ ఓ
డగునో - ఓ ఓ ఓ యా
మేని సింగారం మేలిమి బంగారం
ఎంతని వర్ణింతూ
ఏమని వివరింతూ
ఇతనీ కన్నారా చూడగాన్
మనసూ ఝల్లూమన్ - సింగారం

వం.: గారం... పూ... పూ... పూ... ఏ... ఆ...

సా.: సఖీ ఈ సుందరాంగుని చూడ
నా డెందబెందులకో తొందరపడుచున్నదే
నే నిప్పుడె పోయి మేల్కొల్పెదన్ గాక

(సత్యవంతుని మేల్కొల్పుతుంది. సత్యవంతుడు లేస్తాడు.)

స.: ఆహా! ఏమిది కలయా, నిజమా? ఈ ఇందు వదన రంభయా ఊర్వశియా, తిలోత్తమయా, మేనకయా? ఈ నడకల ఘల్లు ఘల్లులు, ఈ నవ్వుల కిలకిలలూ, ఈ చూపుల మిలమిలలూ భళా... భళా...

స.: ఎవ్వరిదానవె ముద్దుగొమ్మా
ఎరుక చెప్పవే పసిడి బొమ్మా

సా.: అశ్వ రాజేంద్రుని పుత్రినీ నేను
సావిత్రియను హేమగాత్రినీ

వం.: సావిత్రి యను హేమగాత్రినీ

స.: మనసూ నీ వెవనికిచ్చితివే
మగువరో ఎవని మెచ్చితివే

వం.: ఆహా మగూవారో ఎవని మెచ్చితివే

సా.: నిజము చెప్పెద దాచనేలా
నినేన కోరితి మాటలేలా

స.: ఆహా సరగూన రావే నా చెంతకూ
సుందరాంగీ జాల మెందుకూ

వం.: ఆహా సుందరాంగీ జాలమెందుకూ

సా.: ప్రాణేశ్వరా! మన యిరువురి యుల్లంబులు పల్లవింప వన విహారంబు సేయుదమా?

స.: సేయుదము రమ్మ
ఆహా! కాంతా యీ యుగ్ర వనంబెంతో
రమణీయంబై చూడమూడ వింత కొల్పుచుండెగా

సా.: ఓహో నాథా యీ యుగ్ర వనంబెంతో
రమణీయంబై చూడమూడ వింత కొల్పుచుండెగా

స.: ఆహా కాంతా

సా.: ఓహో నాథా

స.: ఆహా కాంతా

సా.: ఓహో నాథా

కుటుంబం సినిమాకోసం కొసరాజే వ్రాసిన 'లంకా దహనం' వీధినాటకం, ముందు పేజీలోని సతీ సావిత్రి వీధి భాగవతం పరిశీలించండి.

ఒకరకంగా యక్షగానానికి పేదవాడి రూపంగా వీధిభాగవతాన్ని అర్థం చేసుకోవచ్చు. సంవిధానం, సూత్రధారులు, కథాగమనం, సంగీతనృత్యాలు, మొదలైనవి యక్షగానాన్ని పోలి ఉన్నా, వీధి భాగవతం కొంత చవకబారుగా హాస్యప్రధానంగా మాస్ ప్రేక్షకులకు వినోద సాధనంగా కానవస్తుంది.

తదనుగుణంగా కొసరాజు వ్రాసిన ఈ పాట సాహిత్యం వినోదంగానూ ఉంటుంది. వీధి భాగవతానికి తగ్గ విలక్షణతనూ కలిగి ఉంటుంది.

వచ్చారా విచ్చేశారా అనడానికి విచ్చేసియున్నవారా అనటం, ఎవరై ఉండవచ్చు అనడానికి ఎవ్వరై యుండనోపు అనటం (ఓపు అంటే చాలు అనే అర్థం ఉంది. ఉండనోపును ఉంటే ఉండజాలును అని అర్థం), పదాలను ఒక రకమైన యాసగా సాగదీసి పలకటం (రంగూల, వందానం) గమనించండి. సేవక, పరిచార కులతోపాటు జాబితాలో మూడు రకాల వైద్యులు (రాజవైద్య, విషవైద్య, ప్రాణవైద్యులు), రెండురకాల కారులు (స్వర్ణకార, చర్మకారులు), మొదలైన వారందరూ ఉంటేగానీ రాజుగారు కొలువుతీరరన్న మాట.

ప్రేక్షకుల్లో ఈ భాగవతుల బృందానికి పోషకులైన ఊరి పెద్దలను 'దేవర' మునసబు, కరణం, పాతూరి బుజ్జి వెంకమ్మ (ఈమె ఏ చిన్న జమీందారిణో అయ్యుండాలి) - గురించి వాకబు చేయటం, ఇంకా విలక్షణమైన జతులు, వంతలు, ప్రతి ఆలాపననీ చివర్లో యాసగా సాగదీయటం, ఇవన్నీ పరిశీలిస్తే ఈ రోజున మనకు పెద్దగా కనబడని ఈ జానపద కళా రూపం ప్రత్యేకతలు మనకు బోధపడతాయి.

మహానటి సావిత్రి అప్పటికి అధికంగా లావైపోయినా, అమె ప్రభ తగ్గుముఖం పట్టబోతున్న రోజుల్లో వచ్చిన సినిమా అయినా, ఆమె అద్వితీయ నటనా చాతుర్యం మిగతా విషయాలను మరపింపచేసి, సినిమాలోనేగాక ఈ వీధినాటకంలోకూడా పూర్తిగా మనలను లీనం చేస్తుంది. నవరాత్రి సినిమా తమిళంలో ముందుగా వచ్చినప్పుడు ఈ సన్నివేశంలో సావిత్రి తన పాటను తనే పాడారు. ఆ పాట విన్న వియ్యేకే రంగారావుగారి పుణ్యమాని తెలుగులో కూడా ఆమెతోనే పాడించారు. నాటకం ఫక్కీలో ఎక్కడా ఇసుమంతైనా వెలితి లేకుండా ఆవిడ ఈ పాత్రను, వాచికాన్ని, గానాన్ని పండించిన తీరు అనితరసాధ్యం అని చెప్పడం కేవలం స్వభావోక్తి. అంతరించిపోతున్న ఒక కళారూపాన్ని, సావిత్రిగారిలోని మంచి గాయనిని మనకు పరిచయం చేసినది కొసరాజు పాట కావటం విశేషం.

ఇదిగాక ఈ సినిమాలో 'ఏం పిల్లో ఎక్కడికి పోతావు...' అనే మంచి పల్లెపాట కూడా కొసరాజు వ్రాసారు.

నవరాత్రి తర్వాత పియ్యేపీ వారికి కొసరాజు ఎక్కువ పాటలు ఆదర్శ కుటుంబం (1969) సినిమాకి వ్రాశారు. వీటిలో 'ఏడుకొండల వేంకటేశ్వరా', 'చేయీ చేయీ కలిపి', హల్లో సారు ఓ దొరగారు' వంటి ప్రజాదరణ పొందిన పాటలున్నాయి. వీటి తర్వాత వచ్చిన పియ్యేపీ సినిమాలలో పెద్దగా చెప్పుకోవలసిన కొసరాజు పాటలు లేవు.

## 2

సంగీత దర్శకుడు కె.వి మహాదేవన్ సినీ ప్రయాణానికి తెలుగులో బాబు మూవీస్ వారి 'మంచి





తప్పు...తప్పు
మావ మావ మావా..ఆ..ఆ.. మావ మావ మావా..ఆ..ఆ..
ఏమే ఏమే భామా..ఆ..ఆ.. ఏమే ఏమే భామా...

పట్టుకుంటే కందిపోవు... పండు వంటి చిన్నదుంటే
చుట్టు చుట్టు తిరుగుతారు మర్యాదా... ॥పట్టు॥
తాళి కట్టకుండ ముట్టుకుంటే తప్పుకాదా...
మావ మావ మావా..ఆ..ఆ.. మావ మావ మావా..ఆ..ఆ..

వాలు వాలు చూపులతో గాలమేసి లాగిలాగి...
ప్రేమలోకి దింపువారు మీరు కాదా ఓహో...
చెయ్యి వెయ్యబోతే బెదురుతారు వింతకాదా...
ఏమే ఏమే భామా..ఆ..ఆ.. ఏమే ఏమే భామా...

నీ వాళ్లు నా వాళ్లు రాకనే..
మనకు నెత్తిమీద అక్షింతలు పడకనే ॥నీ॥
సిగ్గు దాచి... ఓహో...
సిగ్గు దాచి ఒకరొకరు సిగను పూలు కట్టుకోని...
టింగురంగయంటు ఊరు తిరగొచ్చునా
లోకం తెలుసుకోక మగవాళ్లు మెలగొచ్చునా...
మావ మావ మావా..ఆ..ఆ.. మావ మావ మావా..ఆ..ఆ..

హోయ్ హోయ్ హోయ్..
హోయ్ హోయ్ హోయ్..
కళ్లు కళ్లు కలుసుకోను రాకముందే...
అహా కప్పుకున్న సిగ్గు జారి పోకముందే ॥కళ్లు॥
మాయ చేసి... ఓహో... మరులుగొల్పి... ఓహో...

మాయ చేసి మరులుగొల్పి మాటలోన మాట కల్పి...
మధురమైన మా మనసు దోచవచ్చునా
నీవు మర్మమెరిగి ఈ మాట అడగవచ్చునా...
ఏమే ఏమే భామా..ఆ..ఆ.. ఏమే ఏమే భామా..

పడుచుపిల్ల కంట పడితే వెంట పడుదురు...
అబ్బో వలపంతా వలకబోసి ఆశ పెడుదురూ... ఊ...
పడుచుపిల్ల కంట పడితే వెంట పడుదురు...
అబ్బో వలపంతా వలకబోసి ఆశ పెడుదురు...
పువ్వు మీద... ఓహో...
పువ్వు పువ్వు మీద వాలు పోతు తేనెటీగ వంటి...
మగవాళ్ల జిత్తులన్ని తెలుసులేవయ్యా
మా పుట్టిముంచు కథలన్నీ విన్నామయ్యా...
మావ మావ మావా..ఆ..ఆ.. మావ మావ మావా..ఆ..ఆ..

హోయ్ హోయ్ హోయ్..హోయ్ హోయ్ హోయ్..
కొత్త కొత్త మోజుల్ని కోరువారు...
రోజు చిత్రంగా వేషాలు మార్చువారూ... ఊ.. ॥కొత్త॥
టక్కరోళ్లుంటారు టక్కులు చేస్తుంటారు...
నీవు చెప్పు మాట కూడ నిజమేనులే
స్నేహం దూరంగా ఉన్నప్పుడే జోరవునులే...
అవునే అవునే భామా... అవునే అవునే భామా...

కట్టుబాటు ఉండాలి గౌరవంగ బతకాలి...
ఆత్రపడక కొంత కాలమాగుదామయా ॥కట్టు॥
ఫెళ్లున... పెళ్లైతే... ఇద్దరికి అడ్డులేదయా...
మావ మావ మావా..ఆ..ఆ.. మావ మావ మావా..ఆ..ఆ..

మనసులు (1962)' బంగారుబాట వేసింది. ఈ సినిమాలో అన్ని పాటలూ విశేషంగా ప్రజాదరణ పొందినా అన్నింటికన్నా ఆంధ్రదేశమంతటా మారు మ్రోగిన పాట కొసరాజు వ్రాసిన 'మామ మామ మామ' పాట.

సుదీర్ఘమైన పాటను కూడా నల్లేరు మీద బండి నడకలా సాగేలా వ్రాయడం, ఎక్కడా వెలితి లేకుండా ప్రతి పంక్తి నేర్పుతో కూర్చడంలో కొసరాజు ప్రతిభ నిరుపమానమైనది అని ఇంతకు ముందు చెప్పుకున్నాం. దీనికి మరో ఉదాహరణ ఈ పాట.

ఎందుకంత జనాదరణ పొందిందో విశ్లేషిస్తే మామల భామల సంవాదం, హుషారైన నృత్యం, మహదేవన్ వరస, ఘంటసాల జమునారాణిల యుగళం ఇవన్నీ కారణాలే. వీటితోపాటు సాహిత్యంలోని జిగి, బిగి, ఆది అంత్యప్రాసలు, 'సిగ్గుదాచి ఒకరొకరు సిగను పూలు కట్టుకొని టింగురంగయంటు ఊరు తిరగొచ్చునా', 'మాయజేసి మరులుగొల్పి మాటలోన మాటగల్పి మధురమైన మా మనసు దోచవచ్చునా' వంటి పాదాలు కలకాలం గుర్తుంటాయి.

ఇవి చాలనట్టు పాటను మరింత వేగవంతం చేయడంలో ఆమ్రేడితాలు అద్భుతమైన పాత్ర పోషించాయి. పాట మొదలయ్యే 'తప్పు తప్పు' దగ్గర నుండి పల్లవిలోని 'మామ మామ', 'ఏమె ఏమె భామ', 'చుట్టూ చుట్టూ తిరుగుతారు', చరణాల్లో 'వాలువాలు చూపులు', 'గాలమేసి లాగిలాగి', 'కళ్లు కళ్లు కలుసుకోను', 'పువ్వుపువ్వు మీద వాలు', 'కొత్తకొత్త మోజులు' ఇలా పాటంతా ద్విరుక్తాల సందడి పాటలో కోలాహలానికి ఎంతగానో తోడ్పడింది.

ఈ పాట సాధించిన విజయంవల్ల మహదేవన్ ను 'మామ' అని తెలుగువారు ముద్దుగా పిలుచుకుని తెలుగు చిత్రసీమలో శాశ్వతస్థానాన్ని ఇచ్చారు.

ఈ సినిమాకే కొసరాజు వ్రాసిన మరో ఆణిముత్యంలాంటి పాట, మిగతాపాటల విజయం వల్ల కొంత మరుగున పడిన గీతం 'ఎంత టక్కరి వాడు నా రాజు.'



*ఎంతా టక్కరివాడు- నా రాజు*
*ఏ మూలనో నక్కినాడు*

*వంటచేను గట్టు మీద-వంటిగ నే పోతుంటే*
*వెంట వచ్చినట్టులున్నది-*
*ఎవరో వెనక నిలిచినట్టులున్నది*
*గుబులు గుబులుగా - గుండె ఝల్లుమని*
*బిక్కు బిక్కుమని చూశాను -*
*ఫక్కున పక్కని నవ్వేను ఎవరూ?... నానీడ! ॥ఎంత॥*

*పార్లిపారు ఏటిలోన -*
*బుటుకు బుటుకు మునుగుతుంటే*
*బుగ్గ తాకినట్టులున్నది- ఎవరో పైట లాగినట్టులున్నది*
*గిలిగింతలు పెట్టినట్లు - వొడాలంతా పులకరించే*
*నీళ్లంతా వెదికినాను-*
*త్రుళ్లి త్రుళ్లి పారిపోయేనూ ఎవరూ?... చేప! ॥ఎంత॥*

*అర్ధరాత్రి వేళ నేను- ఆదమరచి నిదురపోతే*
*వద్ద చేరినట్టులున్నది- ఎవరో ముద్దులాడినట్టులున్నది*
*చిక్కినాడూ దొంగయనుకొని చేయి చాచి పట్టబోతే*
*కంటికేమి కానరాక- కరిగి కరిగిపోయేను*
*ఎవరూ?...కల! ॥ఎంత॥*

ఒక పడుచు తన రాజు గురించి కలలు కనడాన్ని ముచ్చటైన మూడు పొడుపు కథల రూపంలో చక్కని కవితాత్మకమైన శైలిలో వ్రాశారు కొసరాజు. 'నడిచి పోతుంటే నీడ', 'ఏటిలో స్నానం చేస్తుంటే చేప', 'నిద్రలో మునిగితే కల' అన్నిటిలోనూ ప్రియుడి ఉనికి సోకి

పరవశించి పోయినట్టు అందమైన ఊహలతో సాగే ఈ గీతం సాహిత్యం (ఇక్కడ కూడా ఆమ్రేడితాలు అలంకారాలు) కూడా గమనించదగింది.

3

బాబూ మూవీస్ వారిదే మరో సూపర్ హిట్ సినిమా మూగమనసులు (1964). ఇందులో కూడా కేవీ మహాదేవన్ బాణీలు కూర్చిన పాటలన్నీ ఎంతో ప్రజాదరణ పొందాయి. ఈ సినిమాకుగాను కొసరాజు రాసిన ఏకైక గీతం 'గౌరమ్మా నీ మొగుడెవరమ్మా.'

గౌరి (జమున) పాత్ర గోపీని (నాగేశ్వరరావు) ప్రేమిస్తుంది. కానీ అతనికి ఆమెపై అటువంటి భావాలు ఉండవు. ఇద్దరి మధ్య స్నేహం, వేళాకోళం ఉంటాయి.

వీరిద్దరిమధ్యా సాగే పరిహాసగీతాన్ని గౌరమ్మా



హేయ్... గౌరమ్మా నీ మొగుడెవరమ్మా
ఎవరమ్మా వాడెవరమ్మా... ఆ...
గౌరమ్మా నీ మొగుడెవరమ్మా

సెప్పాలంటే సిగ్గు కదయ్యా... ఆ...
ఆనవాళ్లు నే సెబుతానయ్యా... సెప్పు... సెప్పు...
సిగలో నెలవంక మెడలో నాగరాజు ॥సిగ॥
ఆ రేడు నావాడు సరిరారు వేరెవరూ...
మావయ్యా నా మొగుడెవరయ్యా
ఎవరయ్యా వేరెవరయ్యా... ఆ...
మావయ్యా నా మొగుడెవరయ్యా

ఇల్లు వాకిలి లేనీవాడు... లేనీ..వాడూ... లేనీవాడు...
బిచ్చమెత్తుకుని తిరిగేవాడు... మాదాకవళం
ఇల్లు వాకిలి లేనీవాడు... బిచ్చమెత్తుకుని తిరిగేవాడు
ఎగుడు దిగుడు కన్నులవాడు జంగందేవర నీ వాడా
॥గౌరమ్మా॥

ఆకాశమే ఇల్లు... లోకమే వాకిలీ.ఈ... అవును...
బిచ్చమడిగేది భక్తీ... ఈ.. బదులు ఇచ్చేది ముక్తి
బిచ్చమడిగేది భక్తీ... బదులు ఇచ్చేది ముక్తి
బిచ్చమడిగేది భక్తీ... బదులు ఇచ్చేది ముక్తి
బేసికన్నులే లేకుంటేను బెంబేలెత్తును ముల్లోకాలు
॥మావయ్యా॥

మొగుడు మొగుడని మురిసావే.. కులికావే.. పొగిడావే..
మొగుడు మొగుడని మురిసావే.. కులికావే.. పొగిడావే..
పిల్లోయ్.. నెత్తిని ఎవరినో ఎత్తుకొని నిత్యం దానినే కొలుసునట అదియే ఆతని ఆలియట..
కోతలు ఎందుకు కోస్తావే... కోతలు ఎందుకు కోస్తావే...
॥గౌరమ్మా॥

ఎవరో పిలిస్తె వచ్చింది.. ఎవరి కోసమో పోతోంది..
మయాన మజిలీ ఏసింది... మయాన మజిలీ ఏసింది...
సగం దేహమై నేనుంటే అది పెళ్లామంటే చెల్లదులే
సగం దేహమై నేనుంటే అది పెళ్లామంటే చెల్లదులే
పళ్లు పదారు రాలునులే... పళ్లు పదారు రాలునులే..

మావయ్యో నా మొగుడెవరయ్యా
ఎవరయ్యా వేరెవరయ్యా... ఆ...
గౌరమ్మా నీ మొగుడెవరమ్మా
మావయ్యా... గౌరమ్మా... మావయ్యా... గౌరమ్మా...

అని పార్వతీదేవికి అన్వయించి, శివ తత్వాన్ని జోడించి మరో చక్కని పాటగా చేశారు కొసరాజు.




ఈ సంవాదంలో 'ఎవరు నీ మొగుడు' అని అడిగితే 'నేను పార్వతి అయితే అతను శివుడే' అన్న సమాధానం, తర్వాత పాటంతా అదే భావాన్ని కొనసాగించడం, కనబడుతుంది. ఆమె దృష్టిలో తను పార్వతి అయితే గోపి శివుడు.

గౌరి హృదయ నైర్మల్యం, అమాయకత్వం, ఆమె అనురాగం అడవిగాచిన వెన్నెలే అన్న సూచన కూడా పాటలో ఉన్నాయి (నెత్తిన ఎవరినో ఎత్తుకుని నిత్తెం దానినె కొల్సునట... కోతలు ఎందుకు కోస్తావే).

చక్కని తేట తెలుగు మాటలతో కూడిన పల్లె పదంగా కూడా ఈ పాట మంచి పాట. అంతకు మించిన భావాన్ని స్ఫురింపజేసి లోతైన పాటగా చేశారు కొసరాజు.

## 4

పైన చూసిన నవరాత్రి సినిమా గురించి ఒక సరదా విషయం.

శ్రీశ్రీ వ్రాసారా అనిపించేవిధంగా కొసరాజు కలంనుండి వెలువడిన 'వస్తుందోయి వస్తుంది (జయం మనదే)', 'జయమ్ము నిశ్చయమ్మురా (శభాష్ రాముడు)' వంటి పాటలను చూశాం.

శ్రీశ్రీ కవిత్వం తెలుగు కవితారంగంలో ఎంతో అనుకరించబడి, ఎన్నో పేరడీలకు గురైందన్న సంగతీ సాహిత్యాభిమానులకు తెలిసిన విషయమే.

నవరాత్రి సినిమాలో (నవరాత్రి నాలుగోరోజు) ఒక పిచ్చాసుపత్రి సన్నివేశం ఉంది.

ఈ సన్నివేశంలో ఆనాటి ప్రముఖ తారామణులు జమున, జయలలిత, గీతాంజలి, కాంచన, సూర్యకాంతం, ఛాయాదేవి, గిరిజ పిచ్చివాళ్లలాగా నటిస్తారు. ఇందులో జయలలిత పేరు లలిత జయమ్మ. సినిమాల్లోకి రాకపూర్వం ఎయిర్ హోస్టెస్‌గా పనిచేసిన కాంచన, ఇక్కడ విమానంలోలాగా ఎనౌన్స్‌మెంట్లు చేస్తూ కనబడుతుంది. జమునకు సంగీతం పిచ్చి. గిరిజకు ఎలక్షన్ల పిచ్చి. సూర్యకాంతం గద్దరి అత్త. వీళ్లతో సమానంగా సావిత్రి. అందరూ కలిసిపోయి మాంచి సరదాగా వాళ్లు ఎంజాయ్ చేస్తూ మనకు వినోదం అందిస్తారు.

వీళ్లందరూ పాడుకోవటం కోసం శ్రీశ్రీయే ఒక పేరడీ పాట రాశారు. ఇందులో ఆయన పేరడీ చేసిన పాటలలోఎక్కువ భాగం పింగళి, కొసరాజు వ్రాసిన సుప్రసిద్ధ గేయాలు కావడం విశేషం.

'ఎంత ఘాటు ప్రేమయో' అన్న పింగళి పాటకి 'ఇంత లేటు వయసులో' అన్న శ్రీశ్రీ ముక్తాయింపు ఈ పాటలో కనబడుతుంది. శ్రీశ్రీ చలోక్తులలో కూడా ఇది ప్రసిద్ధమైనది.

ఇక కొసరాజు నిలువవే వాలుకనులదాన, గౌరమ్మా నీ మొగుడెవరమ్మా, మామ మామ మామా పాటలను శ్రీశ్రీ ఎలా తిరగ వ్రాశారో చూడండి.

నిలువవే జంటజడలదాన
వయారీ కుంటి నడకదాన
నీ నడకలలో హొయలున్నవి చానా
నీవు తక్కుతు తారుతు తూలుతువుంటే
నిలువదే నా మనసూ
ఓ చెలియా - ఓ లలనా - ఓ వదినా
అది నీకే తెలుసు

గవరమ్మోయ్ నీ కొడుకెవరమ్మోయ్
ఎవరమ్మాయ్ - వాడెవర్మాయ్

భామ భామా భామా - యేమ యేమా యేమా
చింతచెట్టు చిగురుమేసి- చిన్నదాని పొగరుచూసి
చల్లచేసి వెన్నదీయు గొల్లభామ
వెన్నదీసి వెల్లవేయు సత్యభామ

(సశేషం)

కథ



చంద్ర కన్నెగంటి

“ఎందుకిట్లా నా వెంటపడుతున్నావు?”

“నీకు నిజంగా తెలియదా? నిన్నెంత ప్రేమిస్తున్నానో నీకు తెలుసు.”

“నన్ను నిజంగా ప్రేమిస్తున్నావా?”

“అవును, ఇంకా నమ్మవా?”

“మరి నాకోసం ఏమయినా చేస్తావా?”

“తప్పకుండా! అడిగి చూడు.”

“ఏదయినా?”

“నా ప్రాణమయినా ఇస్తాను. నా నెత్తుటితో రాసిన ఉత్తరం చదివి కూడా అంత అపనమ్మకమా? నీకోసం ఏదయినా చేస్తాను.”

“అయితే నన్ను ఇకపై ప్రేమించకుండా ఉండగలవా? నా చుట్టూ తిరగడం ఆపుతావా? ఇక ఎప్పటికీ నీ మొహం నాకు చూపించకుండా ఉండగలవా?”

*



# ఒక నేను కొన్ని నువ్వులు



నువ్వీరోజు నాకు నచ్చలేదు. ఇంకెప్పుడూ ఇట్లా రావద్దు. అట్లా చేయొద్దు. దాని గురించి తల్చుకోవడానికి కూడా అసహ్యంగా ఉంది. నిన్ను ఎంతగానో ప్రేమిస్తున్నప్పటికీ.

*

నువు నా చుట్టూ నా చూపు కోసం, నవ్వు కోసం తిరగడమే గుర్తుంది కానీ నేను నీ చుట్టూ తిరగడం ఎప్పుడు మొదలయిందో గుర్తు రావడం లేదు. మనం రహస్యంగా కలుసుకోవడానికి ప్లాన్స్ వేసుకోవడమూ, ఎప్పుడెప్పుడా అని ఆత్రంగా ఎదురు చూడటమూ గుర్తుకొస్తాయి. కొన్నిసార్లు మనిద్దరమూ కూచుని

చెప్పు కున్న కబుర్లు గుర్తు చేసుకుంటాను. మళ్లీ అనుమానం, అవన్నీ మనం నిజంగా చెప్పుకున్న కబుర్లా, కేవలం నా ఊహలేనా అని. అప్పటి నీమొహం గుర్తు చేసుకోవాలని ప్రయత్నిస్తాను. నన్ను చూస్తున్న నీ కళ్లూ, నాతో మాట్లాడుతున్న నీ పెదాలూ, నా స్పర్శ కోసం సాచిన నీ చేతులూ ఏవీ ఊహకు అందవు. అప్పుడు నేను ఏడుస్తాను.

*

ఇవాళ నా ప్రేమంతా చూపించాలనుకున్నా నీ పైన. నువు లోపలికి రాగానే ఒక్కసారిగా మీదపడి కౌగిలించుకున్నాను. కానీ నువు భయపడిపోయావు. ఎందుకని? ఎవరినో చూచినట్టు ఎందుకు అట్లా బెదిరిపోయావు? నన్ను గుర్తు పట్టలేదా? నా ప్రేమను కూడా?

*

ఇట్లా అయితే ఎట్లా? రోజుకో రకంగా వస్తే ఎట్లా చావను? ఇంకెవరన్నా అయితే గుర్తుపట్టకనేపోదురు! అసలు ఇన్ని వేషాలు ఎట్లా వేయగలుగుతున్నావు? పైగా ఎప్పుడూ ఇట్లాగే ఉన్నానని బుకాయింపులు! రోజూ చెప్పేదే నీకు మళ్లీ చెప్పాలి. అన్నీ మర్చిపోయావా? నువ్వెంతగా నా వెంటపడి మాయ చేశావో, మనమెంతగా ప్రేమించుకున్నామో, ఇంట్లో చెప్పకుండా అర్ధరాత్రి రైలెక్కి ఎట్లా వచ్చేశామో నువ్వేమీ చెప్పవు. రాత్రంతా నాతో ఉండకుండా వెళ్లిపోతావు రేపొస్తానని. అది నాకు నచ్చకపోయినా బుద్ధిగా తలూపుతాను నవ్వుతూ. ఏడ్చి వెళ్లొద్దని బ్రతిమలాడితే మళ్లీ విసుక్కుంటావు. నీకుత్తినే ఎందుకు కోపం తెప్పించడం?

*



నువ్వొస్తావని అద్దం ముందు కూచుని అలంకరించుకుంటూ ఉంటాను. వీళ్లంతా నన్ను చూసి ఎందుకు నవ్వుకుంటారు? 'ఆ తిక్కలది...' అనుకుంటూ గుసగుసలు వినిపిస్తూనే ఉంటాయి. నేను ఎప్పుడో తప్ప పట్టించుకోను. మేడం వాళ్లను కసురుతుంది నా జోలికి రావద్దని.

*

నువ్వెందుకని మునుపటిలా మాట్లాడవు? ఎన్ని కబుర్లు చెప్పేవాడివి! దొంగతనంగా కలుసుకున్నప్పుడల్లా ఎంత అల్లరి చేసేవాడివి! ఒకరోజు నా పెదాలు బావున్నాయని, మరోరోజు నా నవ్వు బావుందనీ ఇప్పుడేం గుర్తు చేయబోయినా కసురుకుంటావు. నీకు ఎప్పుడూ అదే గొడవ, అందుకోసమే వచ్చినట్టు. ఒక పని అయిపోయినట్లు వెళ్లిపోవడం. ఒక్కోసారి ఏడుపొస్తుంది కానీ ఏడవను. ఏడిస్తే మళ్లీ నువ్వు రావని భయం.

*

నేను నీ ప్రేమను శంకించడం లేదు. నా నుంచి దూరంగా ఉండలేవు కదా ఒక్క రాత్రి కూడా! నాకర్థం కానిదల్లా నీ అసలు మొహంతో నా ఎదుటికెందుకు రావడం లేదా అని. దానికోసమే మనాది పుడుతుంది అప్పుడప్పుడూ. ఏదో చందమామ కథలో శాపం తగిలిన రాకుమారుడిలా ఇన్ని రకాల పేర్లతో, మొహాలతో, శరీరాలతో, ఇన్ని వింత వేషాలలోకి ఎట్లా మారిపోగలుగుతున్నావా అని. ఈ రోజు ఏం కాబోతున్నావు? ఎట్లా రాబోతున్నావు? అలంకరించుకుంటున్నంతసేపూ అదే ధ్యాస. కుతూహలంగానూ, సరదాగానూ ఉంటుంది.

*

నన్నిక్కడ వదిలేసి ఇన్ని రోజులకా వచ్చేది! నిన్ను చూచి నేను అసలు గుర్తుపట్టలేదు. ఎంతగా మారిపోయావు! పొట్టిగా, తెల్లగా అయ్యావు. మొహం కోలగా అయింది. మీసాలూ గడ్డాలూ పెంచావు. పెదాలు పల్చగా అయ్యాయి. ముక్కుమీద పుట్టుమచ్చ మాయమయింది. పోలికలే పూర్తిగా మారిపోయాయి. నీ వొంటివాసన కూడా తేడాగా ఉంది. ఎవరిలాగానో ఉన్నావు ఏదో పరకాయప్రవేశం చేసినట్టు. నువ్వు నన్ను తాకిందాకా తెలియలేదు. నువ్వు మాత్రమే అంత కోరికతో తాకగలవు నన్ను.

*



నన్ను గుర్తుపట్టనట్టు ఎందుకు నటిస్తున్నావు? అందుకే నిన్ను ఆట పట్టించాలని నేనూ గుర్తు పట్టనట్టు నటించానివాళ. అయినా నువు పట్టించు కోలేదు. కోపమొచ్చిందా? ఇప్పుడైనా తిక్క కుదిరిందా? ఇట్లా ఎన్నాళ్లు నాటకాలాడతావో నేనూ చూస్తా!

*

ఇక్కడ ఎందుకు వదిలేసి వెళ్లావు? ఎప్పుడొస్తావు? నీకేమన్నా కోపం తెప్పించానా? వీళ్లు నన్ను బయటికి పోనివ్వరు. నువ్వే వస్తావని చెప్తారు. నిన్ను వెతకాలన్నా నాకీ ఊరు తెలీదు. నువ్వు నాకు బహుమతిగా ఇచ్చిన వస్తువులన్నీ పెట్టెలోంచి తీసి ఎదురుగా పెట్టుకుని కూచున్నానివాళంతా. ఒక్కోటీ పట్టుకుని అది నువ్వు నాకిచ్చిన సందర్భాన్ని తలుచుకున్నాను, అప్పుడు నువ్వు చూపించిన ప్రేమనీ. ఎంత సంబరంగా అనిపించిందో!

*

మేడం మంచిది. నేనెప్పుడూ చూడని అమ్మను గుర్తుకు తెస్తుంది. ఏవేవో కబుర్లు చెప్తుంది. ప్రేమగా అన్నం తినిపిస్తుంది. ఆమె లేకపోతే ఇక్కడ ఉండేదాన్ని కాదు. తిరిగి వెళితే నాన్న ఇంట్లోకి రానివ్వడనో, చంపేస్తాడనో భయమున్నప్పటికీ వెళ్లిపోయేదాన్నే.

*

"నన్నెప్పటికీ ఇలాగే ప్రేమిస్తావా?"

"సందేహమా? తప్పకుండా!"

"నా అందాన్ని చూసి కదూ!"

"కాదు. నీ అందమైన మనసు చూసి!"

"మరెప్పుడూ నా అందాన్నే పొగుడుతావేం? రేపేదన్నా జబ్బు చేసి నిజంగానే చందమామకిమల్లే నా మొహం నిండా మచ్చలు పడ్డాయనుకో! అప్పటికీ ప్రేమిస్తావా?"

"అవును."

"యాక్సిడెంట్లో ఒక కాలు విరిగిందనుకో! అప్పుడు?"

"అయినా ప్రేమిస్తూనే ఉంటాను."

"మరి నా కళ్లు పోయాయనుకో? అప్పటికీనా?"

"అవును, అప్పటికీ!"

"ఈ మల్లెపూల వాసన బదులు ఏదో కంపు కొడుతూ ఉన్నాననుకో! అప్పుడూ?"

"చెప్పాగా!"

"ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుని వేరే అమ్మాయిలా మారిపోయాననుకో?"

"అయినా నువ్వూ, నీ మనసూ మారవు గదా! అప్పటికీ ప్రేమిస్తాను."

"సరే, నేనూ మారిపోయాననుకో! నా రుచులూ, ఇష్టాలూ మారిపోయాయనుకో! నిన్ను ప్రేమించడం లేదనుకో!"

"అయినా ప్రేమిస్తాను."

"నిన్ను తిట్టి పోశాననుకో, అసలు తెలియనట్టు పట్టించుకోలేదనుకో, నా మూలంగా నీకు సుఖమూ సంతోషమూ ఏదీ కలగడం లేదనుకో, ఇంకా అపరిచితురాలి లాగా రకరకాలుగా పిచ్చిదానిలా ప్రవర్తించేననుకో!"

"అయినా సరే!"

"నిజంగా? అంటే నేను నేను కాకపోయినా ప్రేమిస్తావా? మరి నా బదులు ఇంకెవరినన్నా ప్రేమించొచ్చుగదా?"



*కథకుడు, కవి అయిన కన్నెగంటి చంద్ర గుంటూరు జిల్లాలో పుట్టారు. కథ, కవితా సంపుటాలను ప్రచురించారు. 20కి పైగా కథలు రాశారు. కొంతకాలం తానాపత్రిక సంపాదకులుగా ఉన్నారు. భార్య కన్నెగంటి మంజులత, కొడుకు విరించిలతో డాలస్, టెక్సస్‌లో నివాసం. సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్.*

నివాళి

# సముద్రం మౌనం దాల్చింది

*ఒక కెరటం తీరానికి నుదురు తాకించి మరి అలాగే ఉండిపోయింది. ఒక వాక్ప్రవాహం తన ధారను నెమ్మదింపజేసి విరామం ప్రకటించింది. ఒక చేయి రాసి రాసి కాగితాల బొత్తిని ఆఖరుసారి అటక మీద విసిరేసింది. ఒక ముఖం తాను పూసుకునే రంగును అక్కర్లేనట్టుగా నేలన ఒంపేసింది. ఒక పదేపదే వచ్చే ప్రస్తావన ఇక రాలేనన్నట్టుగా పక్కకు తప్పకుంది. ఒక అనంత జ్ఞాపకాల రాశి మన్నింపు కోరుతూ తనను తాను శూన్యపరుచుకుంది. ఒక సముద్రం తన ఘోషను చాలించింది. ఒక కడలి మౌనం దాల్చింది. గొల్లపూడి మారుతీరావుకు 'సాయంకాలమైపోయింది'.*



ఖదీర్‌బాబు

## సంసారం ఒక చదరంగం సినిమాలో...

నెల ఖర్చుల దగ్గర తండ్రికీ కొడుక్కూ మాటామాటా పెరుగుతుంది. ఎదురుగా ఉన్నది ముసలి తండ్రి. ఎదిరిస్తున్నది యవ్వనంలో ఉన్న కొడుకు. 'నిన్ను నేను సాకాల్సిన పనిలేదు,' అంటాడు కొడుకు. 'నిన్ను కనీ పెంచి పెద్దచేసిన ఈ తండ్రితోనే మాట్లాడుతున్నావా నువ్వు,' అంటాడు తండ్రి. 'అవును' అంటాడు కొడుకు. 'నీ చదువుల కోసం ఓవర్‌టైమ్ పనిచేసి ఫీజులు కట్టిన తండ్రితోనే మాట్లాడతున్నావా నువ్వు?' అంటాడు తండ్రి. 'అవును' అంటాడు కొడుకు. 'నీకు యాక్సిడెంట్ అయితే భుజాల మీద మోసుకొని వెళ్లి రక్తమిచ్చి కాపాడుకున్న తండ్రితోనే మాట్లాడు తున్నావా నువ్వు?' అంటాడు తండ్రి. 'అవును' అంటాడు కొడుకు. ఇంకో తండ్రయితే ఆ క్షణంలో కుప్పకూలుతాడు. కాని ఆ తండ్రి మాత్రం, అక్కడ ఉన్న తండ్రి మాత్రం, నెరిసింది తల వెంట్రుకలే తప్ప రోషం కాదు అనుకుని తాపీగా, తీర్పుగా, పెద్దగా 'అయితే నా ఇంట్లో నుంచి బయటకుపోరా కుక్కా,' అంటాడు.

## ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్యలో...

ఆ క్షణంలో ఆ తండ్రి చాలామందికి గుర్తుండి పోయాడు. ఆ తండ్రిగా నిలబడ్డ గొల్లపూడి మారుతీ రావు కూడా. ఎడమ చేయి ఆడిస్తూ డైలాగ్ చెప్పి పాపులర్ అయిన తారలు ఇద్దరున్నారు తెలుగులో. ఒకరు సూర్యకాంతం. మరొకరు గొల్లపూడి మారుతీరావు. ఇద్దరూ నాటకాల నుంచి వచ్చినవాళ్లే. 'కాని నాకు సినిమా నటన నేర్పింది మాత్రం చిరంజీవి. ఆయనే కెమెరా ముందు ఎలా నిలబడాలి, ఎలా విరమించుకోవాలి నేర్పించాడు' అని వినమ్రంగా చెప్పు కున్నారు గొల్లపూడి. మొదటి సినిమా ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య (1982) విడుదలయ్యి హిట్ అయ్యేంతవరకూ ఆల్ ఇండియా రేడియోలో ఉద్యోగం చేస్తూనే సినిమాల్లో, నాటకాల్లో, సాహితీ

వ్యాసంగంలో రాణించారు గొల్లపూడి. అప్పటివరకూ ఆయన ఏనాడూ విశ్రాంతిగా లేరు. ఆ తర్వాత కూడా లేరు. విశాఖలో బాల్యం గడపడం, విశాఖ సముద్రాన్ని చూస్తూ ఎదగడం, ఆ గాలి, ఆనాటి సాంస్కృతిక ఔన్నత్య స్పర్శ తాకుతూ ఉండటం ఆయనను ఆది నుంచి అవిశ్రాంతంగానే ఉంచింది.



బి.ఎస్సీ ఆనర్స్‌లో చేరారుగాని ఏనాడూ చదువు మీద శ్రద్ధ లేదు. తెల్లవారి లేస్తే ఊరి వీధుల్లో కనిపించే పురిపండా అప్పలస్వామి, చాగంటి సోమయాజులు, రావిశాస్త్రి, అప్పుడప్పుడు శ్రీపాదవంటి గొప్పవారు ఆయనను ఊరికే ఉంచలేదు. పుస్తకాల వెంటపడేలా చేసి పదిహేనేళ్లకే కళ్లకు అద్దాలు తెచ్చుకునేలా చేశారు. చేతికి కలం ఇచ్చి రాసేందుకు పరుగులెత్తించారు. గొల్లపూడి రాయడమే కాదు ఆ రోజులలోనే పెద్ద పెద్ద ఇంగ్లీష్ నవలలని అనువాదం చేయడం మొదలెట్టారు. ఉంటున్నది విశాఖ. పక్కనే విజయనగరం. కన్యాశుల్కం రాసిన గురజాడవారి ఊరు. చీటికి మాటికి నాటకోత్సవాలు జరిగి తారసపడే జె.వి. సోమయాజులు, జె.వి.రమణమూర్తి, కె. వెంకటేశ్వర రావు వంటి నటులు. ఆయన నాటక రచయిత అయ్యాడు. ఆంధ్ర యూనివర్సిటీలో నాటకం పేరు







చెబితే గురొచ్చే విద్యార్థి రచయితగా ఎదిగాడు. నిజంగానే మనం ఎలా ఉన్నామనేది మనం ఎవరితో ఉన్నాం అన్నదాన్ని బట్టే ఆధారపడి ఉంటుంది.

### మంగమ్మగారి మనవడులో...

ఢిల్లీలో ఉద్యోగ వేటకు వెళ్లినప్పుడు ఆయన దోస్తీ చేసింది పురాణం సుబ్రహ్మణ్యశర్మతో. చిత్తూరులో ఆంధ్రప్రభ రిపోర్టర్‌గా చేరినప్పుడు కలిసి తిరిగింది కె. సభావంటి రచయితలతో, శంకరంబాడి సుందరాచార్యవంటి గేయకర్తలతో. జి. కృష్ణ వంటి ఉద్దండ జర్నలిస్టుల జ్ఞానానికి ఆయన దోసిటపట్టాడు. ఇక రేడియోలో దేవులపల్లి కృష్ణశాస్త్రి, మునిమాణిక్యం నరసింహారావు, బుచ్చిబాబు, ఉషశ్రీ... కూచుంటే ఒక భావవీచిక. మాట్లాడితే ఒక సృజనకేళిక. అదంతా ఆయన చేత కళ్లు, రెండు రెళ్లు ఆరు వంటి శక్తిమంతమైన నాటికలు రాసేలా చేసింది. నవలలు, కథలు ఆయనకు పేరు తెచ్చిపెట్టాయి. అవే ఆయనను సినిమాలలో ప్రవేశపెట్టాయి. సాహిత్యం నుంచి, రేడియో నుంచి వెళ్లిన అందరూ సినిమాల్లో సక్సెస్ కాలేదు. కాని గొల్లపూడి అయ్యారు. నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు కోడూరి కౌసల్యాదేవి చక్రభ్రమణం నవలను డాక్టర్ చక్రవర్తి పేరుతో సినిమాగా మలచాలంటే ఆ కష్టతరమైన ప్లాట్‌కు ట్రీట్‌మెంట్ రాయగలిగే చేయి గొల్లపూడిదిగా తప్ప మరొకటిగా కనిపించలేదు.



ఆ సినిమాకు దర్శకత్వశాఖలో పనిచేసిన కె. విశ్వనాథ్ గొల్లపూడిని గమనించి ఆత్మగౌరవంతో మొదలు చెల్లెలి కాపురం, శుభలేఖ, ఓ సీతకథ, శుభసంకల్పం సినిమాల వరకూ పనిచేశారు. వారిద్దరూ ఆప్తమిత్రులు. కాని గొల్లపూడి సినిమా కెరీర్‌లో మరో ముఖ్య వాటాదారు ఎన్.టి.ఆర్ అని చెప్పాలి. ఎన్.టి.ఆర్ తాను నటించిన రీమేక్ చిత్రాలు నిప్పులాంటి మనిషి (జంజీర్), అన్నదమ్ముల అనుబంధం (యాందోకి బారాత్), నేరం నాది కాదు, ఆకలిది (రోటీ), లాయర్ విశ్వనాథ్ (విశ్వనాథ్) అన్నింటికీ సంభాషణ రచయితగా గొల్లపూడినే ఎంచుకున్నారు. గొల్లపూడి రచన చేసిన సినిమాలలో ఆరాధన, అమెరికా అమ్మాయి, పాపం పసివాడు, మరుపురాని తల్లి చెప్పుకోవాల్సినవి. కోడి రామకృష్ణకు ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య, తరంగిణి, ముక్కుపుడక వంటి సూపర్‌హిట్ చిత్రాలను అందించిన రచయిత గొల్లపూడి.

### బ్రహ్మోత్సవంలో...

గొల్లపూడిని నటుణ్ణి చేసి కోడి రామకృష్ణ, కోడి రామకృష్ణకు రాసి గొల్లపూడి పరస్పరం లాభపడ్డారు. సంసారం ఒక చదరంగం, పుణ్యస్త్రీ, మా పల్లెలో గోపాలుడు, మన్నెంలో మొనగాడు ఇవన్నీ గొల్లపూడి మెరిసిన చిత్రాలు. భార్య చాటు భర్తగా ముద్దుల కృష్ణయ్య, ప్రేమ సినిమాల్లో, కుతంత్రుడిగా స్వాతి









ముత్యంలో, సింగిల్‌పూరి సుబ్బారావుగా సుందర కాండలో, అమాయక పంతులుగారిగా మంగమ్మగారి మనవడులో ఆయన నవ్విస్తారు. లీడర్, కంచె, బ్రహ్మోత్సవం, మనమంతా ఆయన చివరగా కనిపించిన సినిమాలు. సినిమా నటుడిగా ఎంత కృషి చేశారో రచయితగా, టీవీ వ్యాఖ్యాతగా, కాలమిస్ట్‌గా గొల్లపూడి అంతే కృషిచేశారు. చేసిన పనంతా ఒకచోట కూర్చి చూస్తే ఇంత పని సాధ్యమా అనిపిస్తుంది. కథలు, నవలలు, నాటికలు, కాలమ్స్, యాత్రా కథనాలు... అసంఖ్యాకంగా రాస్తూనే ఉన్నారు. తన జీవితానుభవాలను, అభిప్రాయాలను ఎప్పటికప్పుడు చెప్పే జీవనకాలమ్ పాఠకులకు ఒక అనుభవాత్మక పాఠం.

అమ్మకడుపు చల్లగా ఆయన ఆత్మకథ. డెబ్బయ్యేళ్లు పైబడిన వయసులో ఎవరైనా పడక్కుర్చీకి పరిమితమవుతారు. కాని ఆయన ఆ వయసులో తెలుగుకథను గౌరవించాలని బయలుదేరి ఎంతో ప్రయాసతో నూరుమంది రచయితలను ఇంటర్వ్యూ చేసి వారి కథలను పరిచయం చేస్తూ టీవీ ప్రోగ్రామ్ చేసి అంతటితో ఆగక వందేళ్ల కథకు వందనాలు పేరుతో విలువైన గ్రంథం ప్రచురించడం కచ్చితంగా శ్లాఘించదగిన పని. చెట్టంత కొడుకు, గొల్లపూడి శ్రీనివాస్, ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ శోకం నుంచి తట్టుకొని నిలబడటానికి చివరి శ్వాస వరకూ ఆయన ప్రయత్నిస్తూనే ఉన్నారు. శ్రీనివాస్ పేరు మీద ఆయన ఏర్పాటు చేసిన అవార్డు దేశంలో గౌరవప్రదమైన అవార్డు అని దానిని అందుకున్న ఆమిర్‌ఖాన్ వంటి వారిని చూస్తే అర్థమవుతుంది.

### లీడర్‌లో...

చేసింది చాలు అని ఏనాడూ అనుకోకుండా చేయాల్సింది ఎంతో ఉంది అని గొల్లపూడి నుంచి నేర్చుకోవాలి. కొందరు తమకు తెలిసిన దానిని తమతోనే ఉంచుకుంటారు. ఇవ్వడం, పంచడం ఉదార విషయాలు. ఆ ఇవ్వడం, పంచడం తెలిసిన ఉదారత గొల్లపూడిలో ఉంది. కొన్ని ఆయన అభిప్రాయలతో, తత్త్వంతో కొందరికి భేదం ఉండొచ్చు. కాని మాట్లాడే పెద్దమనిషి ఒకడు మనతో ఉన్నాడు అనే భావన అవసరం. గొల్లపూడి మారుతీరావు అనే నూరు కెరటాల సముద్రపు హోరు ఇక మీదట వినిపించక పోవచ్చు. గిరీశం వంటి పాత్రలను పదేపదే ప్రతిష్ఠాపన చేయడానికి ఆయన కనపడకపోవచ్చు. వేదికమీద మంచి ఉపన్యాసం ఇవ్వడానికి మైకందుకుంటూ గోచరం కాక పోవచ్చు. వారంవారం అలవాటైన ఒక పలకరింపుకు ఎప్పటికీ గుడ్‌బై చెప్పేయవచ్చు. కాని ఆయన వదిలి వెళ్లిన గుర్తులు ఇప్పటికిప్పుడు చెరిగి పోవు. చెదిరిపోవు. మిగిలిన మౌనంలోని సంభాషణ కూడా.

నివాళి

# పుస్తకాల గుళ్లో ధ్వజస్తంభం

# నవోదయ



**పుస్తకం ఒక అనుభవం.. పుస్తకం ఒక నోస్టాల్జియా.. పుస్తకం చరిత్రను కళ్లముందుంచే ఒక పాఠం.. అలాంటి కొన్ని వేల పుస్తకాలను విక్రయించే షాప్ చాలామందికి ఒక అందమైన జ్ఞాపకం. విజయవాడ గురించి తెలిసిన వారినెవరినైనా- నవోదయా బుక్‌హౌస్ గురించి అడగండి.. చిన్నప్పుడు తాము కొనుక్కున్న పుస్తకం గురించో.. బుక్ షాప్ ముందు నిలబడి చెప్పుకున్న కబుర్ల గురించో.. స్నేహితులకు బహుమతులుగా పంపిన పుస్తకాల గురించో- ఇలా ఏదో ఒక జ్ఞాపకాన్ని వెలికితీస్తారు. ఆ బుక్ షాప్‌ను మూసేశారు.. అనే వార్త చాలామందికి కొరుకుడుపడని సత్యం. బెజవాడ చరిత్రలో ఒక భాగంగా నిలిచిన నవోదయ ఉండక పోవచ్చు. దాదాపు 56 ఏళ్లుగా ఆ నవోదయతో అనుబంధం ఉన్న రామమోహన్‌రావు డిసెంబర్ 17 రాత్రి మరణించారు.**

వి.బి. సౌమ్య
పూర్ణిమ తమ్మిరెడ్డి



**2001లో పుస్తకం.నెట్ వారు విజయవాడ బుక్ ఫెస్టివల్ సందర్భంగా జరిపిన ఇంటర్వ్యూ ఆయనకు నివాళిగా ప్రచురిస్తున్నాం.**

### నవోదయ ఎప్పుడు, ఎక్కడ ఎలా మొదలైంది?

మాది కమ్యూనిస్టు పార్టీ కుటుంబం. 1952 ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ ఘోర పరాజయం పాలయ్యాక, అప్పటికి పూర్తిస్థాయిలో పార్టీ కార్యకలాపాల్లో ఉన్న మా బావగారు (కొండపల్లి రాఘవరావు) కుటుంబ నిర్వహణకు ఏదో ఒక వ్యాపారం చేయాలి అనుకుని 1957లో 'నవోదయ'ను గుడివాడలో మొదలుపెట్టారు. అయితే, గుడివాడలో కంటే బెజవాడలో పెడితే వ్యాపారం బాగుంటుందని కొందరు సలహా చెప్పడంతో అక్కడికి షిఫ్ట్ అయ్యాము. కానీ, కొన్నాళ్లకే ఈ వ్యాపారం వల్ల కుటుంబం గడవడం కష్టం అనుకుని ఆయన నైజాంలో అదిలాబాద్ జిల్లాలో కాంట్రాక్టులు

చేసుకుంటే బాగా డబ్బు వస్తుంది అని విని అటు వెళ్లిపోయారు. వెళుతూ వెళుతూ నవోదయని నాకు అప్పగించారు. అప్పటికి నాకు దాదాపు ఇరవై సంవత్సరాల వయసు. మొదట నేను పదోతరగతి పూర్తి చేసి ఖాళీగా ఉన్నాను. తరువాత, విశాలాంధ్రలో చేరి కొంత కాలం పనిచేశాను. నా మొదటి జీతం యాభై రూపాయలు.

**అంటే, నవోదయ మొదలయ్యాక కూడా మీరు విశాలాంధ్రలో ఉన్నారా?**

అవును. ఆయన అదిలాబాద్ వెళ్లిపోతూ నవోదయ నాకప్పగించారు. అప్పట్నుంచి మా పోరాటం మొదలైంది. అప్పట్లో నవోదయలో పని చేసేవారి సంఖ్య: మూడు. ఒక పబ్లికేషన్ హౌజ్‌లాగా పెట్టినా కూడా, స్టేషనరీ సామాన్లు, టెక్స్ట్ బుక్స్ అడిగే వారు చాలామంది. అందువల్ల అవి కూడా మొదలు పెట్టాము. కొంచెం ఆర్థిక ఇబ్బందులు అవీ ఎదురొచ్చినా కూడా అప్పట్నుంచి నవోదయ ప్రయాణం సాగుతూనే ఉంది.

**మీరు దాదాపు యాభై ఏళ్లుగా ఈ రంగంలో ఉన్నారు కదా. అప్పటికీ ఇప్పటికీ వచ్చిన మార్పులేమిటి?**

నేను 1960లో నవోదయలో చేరాను. ఆ రోజుల్లో పుస్తకాలు కొనడం అన్నది మరీ ఎక్కువనీ చెప్పలేం, తక్కువనీ అనలేము. అయితే, మేము కాలేజి పుస్తకాలు వగైరాలను కూడా అమ్మేవారం కనుక, అమ్మకాలు బానే ఉండేవి. పబ్లికేషన్స్ సంఖ్యలోగానీ, సేల్స్‌లోగానీ అప్పటికి ఇప్పటికి కొన్ని రెట్ల తేడా ఉంది.

**మీరు మొదలుపెట్టేనాటికే విశాలాంధ్ర రూపంలో ఒక పెద్ద సంస్థ ఉంది కదా. మరి, మీరు మొదలుపెట్టినపుడు ఎలా నిలదొక్కుకుంటాం అన్న సందేహం రాలేదా?**

ఒక పెద్ద సంస్థ నుండి మనం ఏదో కొంచెం వాటా తీసుకోగలిగినా కూడా మన భుక్తికి సరిపోతుంది కదా (నవ్వు). సాహిత్యసేవ వంటి మాటలు చెప్పను



గానీ, భుక్తికోసం ఈ వ్యాపారంలోకి వచ్చినపుడు మనకి ఉన్న అవకాశాల్లోనే, ఒక క్లయింట్ బేస్ తయారుచేసుకుంటే మనకి గడచిపోతుంది కదా.

**ఇప్పుడెవరూ తెలుగు పుస్తకాలు చదవట్లేదు అంటూ ఉంటారు కదా. మీరేమంటారు?**

అది ఊరికే అంటూ ఉంటారు కానీ, నిజం కాదు అంటాను. టీవీలు వచ్చాక పుస్తకాలు చదవడం తగ్గిందికానీ, కాలం గడిచేకొద్దీ ఆ ప్రభావం తగ్గింది. టీవీ చూస్తారు ఏవో తమకి నచ్చినవి కొన్ని చూస్తారు. మొత్తం సమయమంతా అందులోనే ఉండరు కదా. అయితే, ఇటీవలి కాలంలో మళ్లీ పుస్తకాలు చదవడం పెరిగింది అనిపిస్తోంది. ఆసక్తికరమైన కార్యక్రమాలతో టీవీ ఛానెళ్లు ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడం కొంత తగ్గడం వల్లనేమో.

**ఒకప్పుడు విరివిగా వచ్చే కొన్ని తరహాల సాహిత్యం- ఉదాహరణకి నవలను తీసుకుందాం, ఇప్పుడు రావడం బాగా తగ్గిపోయింది. ఎందుకంటారు?**

టేస్టు మారుతూ వస్తుంది. ఒకప్పుడు అంటే మా చిన్నప్పుడు, మీరు పుట్టకముందు కొవ్వలి, జంపన నవలలు వచ్చేవి. అప్పట్లో నవల చదవడం హేయంగా భావించేవారు. అందులోనూ, ఆ పేర్లు కూడా 'బంతి, చేమంతి, పూబంతి, ఇంతి' ఇలా ఉండేవి. కానీ, ఆ పుస్తకాలు విపరీతంగా చదివేవారు. ఆంక్షలు ఉన్నచోట దాచిపెట్టుకుని కూడా చదివేవారు. జనంలో రీడర్‌షిప్



పెంచింది ఎవరన్నా ఉన్నారంటే కొవ్వలిగారే. ఏదో ఒకటి చదవడం అలవాటు చేసింది మొదట ఆయనే. తరువాత్తరువాత చాలామంది వచ్చారు.

**అవన్నీ ఎవరు పబ్లిష్ చేసేవారు?**

కొండపల్లి వీరవెంకయ్య అండ్ సన్స్, రాజమండ్రి వాళ్లు కొన్ని పబ్లిష్ చేసేవారు. తరువాత ఆయనే రైల్వేస్టేషన్ వద్ద ఈ నవలలని ఐదారు అణాలకే అమ్మించేవారు. రైల్లో ప్రయాణం చేసేవారు కాలక్షేపానికి కొనుక్కునేవారు. అయితే, మాకూ కొవ్వలి/జంపన నవలలకీ సంబంధంలేదు. మా తరం వచ్చేసరికి వారి తరం అయిపోయింది.

**మీరు సొంతంగా పబ్లిష్ చేయడం ఎప్పుడు మొదలుపెట్టారు?**

మా తరంనాటికి పిల్లల్ని చదివించాలి అన్న ఆకాంక్ష అందరికీ ఉండేది. ఆడపిల్లల్ని కూడా చదివించాలి అన్న చైతన్యం కూడా పెరిగింది. ఒక గుంపు ఆడపిల్ల చాకలిపద్దులు రాస్తే చాలు, మొగుడికి ఉత్తరం రాస్తే చాలు అనుకున్నా, మరొక గుంపు మాత్రం ఆడవారు బాగా చదువుకోవాలి అనుకునేవారు. ఎప్పుడైతే చదివించడం మొదలుపెట్టారో, అప్పట్నుంచి వారికి కాలక్షేపం కోసం పుస్తకాలు రావడం మొదలైంది. అప్పటికింకా టీవీలు లేవు కదా. లేడీ రైటర్లు ఉధృతంగా రాసిన పీరియడ్ అది. అరవై, డెబ్భైలలో ఆడవాళ్లే వాళ్లని బాగా ప్రోత్సహించారు. డెబ్భైలనాటికి ఇది ఇంకా ఎక్కువైంది. మగవారు కూడా ఆడపేర్లతో రాయడం ప్రారంభించారు. ఆ పీరియడ్ లో మేము కూడా పబ్లిష్ చేయడం మొదలుపెట్టాము. మొదట కొన్ని అనువాదాలతో మొదలుపెట్టి తరువాత ఒరిజినల్స్ కూడా వేశాము.

**మీరు మొదట వేసిన తెలుగు నవల ఏది?**

చీకట్లో చీలికలు అని గొల్లపూడి మారుతీరావు నవల. అప్పటికి పిల్లల పుస్తకాలు, నాటికలు ఇలా చిన్నచిన్నవి వేసినా, అప్పట్లో మాకు మొదటి పెద్ద ప్రచురణ ఇదే. దీనికి మంచి స్పందన వచ్చింది.

**ఈ యాభై ఏళ్లలో నిరాశ కలిగి, ఈ వ్యాపారం మానేద్దాం అనిపించిన సందర్భాలు ఉన్నాయా?**

ఇది రెండు రకాలుగా ఆలోచించాలి . నవోదయ సంస్థకి అప్స్ అండ్ డౌన్స్ ఉన్నాయి. వాటికి, మన వ్యక్తిగత నిరాశకు ముడిపెట్టకూడదు. అయితే, లేడీ రైటర్స్ డిమాండ్ తగ్గాక, వీరేంద్రనాథ్, మల్లాది ఇలా విభిన్న శైలుల్లో రాసేవారు రంగంలోకి దిగారు. ఆ టైములో పబ్లిష్ చేయడం కొంచెం తగ్గిందికానీ, ఇతరత్రా బానే ఉండింది.

**నవోదయ సంస్థకి ఏవన్నా గైడెన్స్‌వంటివి ఉన్నాయా ఇలాంటివే వెయ్యాలి. ఇలాంటి రచయితలని ప్రోత్సహించాలి ఇలాంటివి.**

మాది కమ్యూనిస్టు కుటుంబం అని చెప్పాను కదా. కమ్యూనిస్టు ఐడియాలజీకి భిన్నంగా ఉన్నది ఏదీ మేము చేయము. అంటే, కమ్యూనిస్టు ఐడియాల గురించిన పుస్తకాలే వేస్తామని కాదు. యాంటీ కమ్యూనిస్టు పుస్తకాలు వేయము అని. అయితే, సాహిత్యం పరంగా చాలా పుస్తకాలు పబ్లిష్ చేసాము. అది బిజినెస్ ఇంట్రెస్ట్ కావొచ్చు, లిటరరీ ఇంట్రస్ట్ కావొచ్చు.

**రకరకాల అంశాల గురించి వివిధ రచయితల పుస్తకాలు మీరు వేశారు కదా. ఇప్పుడు ఒక కొత్త రచయిత మీ వద్దకొచ్చి తన పుస్తకం ప్రచురించమని అడిగితే, మీరేం చేస్తారు? దానికి సంబంధించిన ప్రొసీజర్ ఏమిటి? అసలు ఒక పుస్తకం ప్రచురించాలా వద్దా? అని ఎలా నిర్ణయిస్తారు?**

పుస్తక ప్రచురణకు పత్రికలు దోహదం చేశాయి ఒకప్పుడు. అప్పట్లో చాలామటుకు పబ్లిషర్లు పెద్దగా చదువుకున్నవాళ్లు కారు. ఏదో ప్రచురణసంస్థలో కొంతకాలం పనిచేసిన అనుభవంతో ఈ వ్యాపారం లోకి అడుగుపెట్టినవారే. అందువల్ల పత్రికల్లో సీరియళ్లుగా వచ్చేవి పుస్తకాలుగా వేసేవారు. ఎందుకంటే, ఒక వడపోత జరిగిపోతుంది కదా, పత్రికల్లో అచ్చువడం ద్వారా. ఎడిటోరియల్ బోర్డులలో చదువుకున్నవారే ఉంటారు కదా. అన్నిసార్లూ కాకపోయినా, మంచి కథల్నీ, సీరియల్స్‌నీ తమ పత్రికల్లో వేసేందుకు తాపత్రయపడేవారు. అలాంటి వారి ద్వారా ప్రచురణకర్తలు ఏ సీరియల్స్ పుస్తకంగా వేయాలో తెలుసుకునే వారు.

***మరి ఇప్పటి సంగతి?***

ఇప్పుడు ఆ వాతావరణం లేదు. అందువల్ల పాతవాటినే కాపీరైట్స్ వంటి విషయాలు చూసుకుని మళ్లీమళ్లీ వేస్తున్నారు. ఇప్పుడు కొత్తగా వస్తున్న రచనల్లో వెనకటితో పోలిస్తే పస తగ్గినట్లు అనిపిస్తోంది.

***ఇందాక అడిగిన ప్రశ్న కొత్త రచనల ప్రచురణ విషయం...***

అలాంటివి, చదివి జడ్జ్ చేసి వేయాలి. అయితే, నాకున్న పరిజ్ఞానం పరిమితం. అలా బేరీజు వేసిన పుస్తకాలు ఇదివరలో ఫెయిలయ్యాయి. కనుక, కొత్త వారికి కొంచెం కష్టమే అని చెప్పాలి.

***ఇన్ని పుస్తకాలు వేశారుకదా, మరి మీ జడ్జిమెంటు గురించి అలా అన్నారు?***

వేము వేసినవి ఇప్పుడు ఉదాహరణకి ముళ్లపూడి వెంకటరమణను తీసుకుందాం. ఆయన ఏం రాసినా బాగుంటుంది. జనానికి నచ్చుతుంది. అలాగే మల్లాది (రామకృష్ణశాస్త్రి). ఇలా ప్రముఖులు రాసినవి ఎలాగైనా అమ్ముడుపోతాయి.

***అయితే, సినిమాల్లో పెద్ద హీరో-చిన్న హీరో, హిట్టూ-ఫ్లాపూ ఉన్నట్లే పుస్తకాలక్కూడా ఉంటుందంటారా?***

అంతే. అయితే, ఒకటుంది. ఏ పుస్తకమైనా వెయ్యి, రెండు వేల కాపీలు అమ్ముకోవడం పెద్ద కష్టం కాదు. లైబ్రరీలూ అవీ ఉంటాయి కదా. పాఠకులు వచ్చి కొంటారు అనుకుంటే కష్టం.

***పెద్ద పెద్ద మాల్స్‌లో ఒడిస్సీ, క్రాస్‌వర్డ్, ల్యాండ్ మార్క్ వంటి బుక్‌షాప్ చైన్స్ ఉంటాయి కదా. అక్కడ తెలుగు పుస్తకాలు ఉండవు. అలా మాల్స్, ఎయిర్‌పోర్ట్ వంటి చోట్ల మీ పుస్తకాలు పెట్టాలని ఎప్పుడూ అనుకోలేదా?***

అక్కడ కొనేవారు ఉన్నారా లేదా అన్న దాన్ని బట్టి ఉంటుంది. మనంగా వెళ్లి అడిగితే, పరిస్థితి ఒకలా ఉంటుంది. అలాకాక, వాళ్ల దగ్గర ఇప్పుడు ఒక పుస్తకం గురించి తరుచుగా అందరూ వాకబు చేస్తున్నారనుకోండి, అప్పుడు వాళ్లే మనల్ని ఆ పుస్తకాల కోసం అడుగుతారు.

***పబ్లిషింగ్ టెక్నాలజీ చాలా మారింది కదండీ. ఒకప్పటితో పోలిస్తే, మీరు పబ్లిషింగ్‌లోగానీ, సేల్స్ సమయంలోగానీ ఎంతవరకూ ఆ మార్పులకి అనుగుణంగా మారారు?***

టెక్నాలజీ మారిందికానీ, ఇంకా అందరికీ అందుబాటులో లేదు అని నా అభిప్రాయం. పబ్లిషింగ్ విషయానికొస్తే, లెటర్ ప్రెస్‌లు మాయమైపోయాయి. డీటీపీ, ఆఫ్‌సెట్ ప్రెస్సులు వచ్చాయి. ఆఫ్‌సెట్ ప్రెస్సులో పుస్తకం వేయాలంటే, కనీసం ఒక మూడువేల కాపీలు వేస్తే వర్కవుట్ అవుతుంది. వెయ్యి కాపీలు చేసినా, మూడువేల కాపీలు వేసినా ప్రింటింగ్ ఛార్జీలు ఒకటే. అందుకని మూడువేలే వేసేద్దాం అనుకుంటే అమ్మడం కష్టం. గోడవున్లు నిండిపోతాయి. అందువల్ల మొదట వెయ్యి తరువాత వెయ్యి ఇలా వేయడం వల్ల ఖర్చు పెరుగుతుంది. అది తప్పితే ఆఫ్‌సెట్ రేట్లు అందుబాటులోనే ఉంటున్నాయి. అమ్మకాల మార్కెట్ పెంచుకోగలిగితే టెక్నాలజీ ఉపయోగం బాగా పనికొస్తుంది.

***ఇతర రాష్ట్రాల, దేశాలకు పుస్తకాలను ఎలా పంపిస్తున్నారు?***

అప్పాజోస్యుల వారి సైటు ఉంది. అలాగే, ఈమధ్యే తెలుగుపుస్తకం అని ఒక సైటు పెట్టారు.



అలాగే, వ్యక్తిగతంగా కూడా చాలామంది ఆర్డర్ చేస్తూ ఉంటారు. వాళ్లు ఇక్కడ ఉన్నప్పుడు ఏర్పడ్డ గుడ్‌విల్ కావొచ్చు, మరేదన్నా కావొచ్చు తరుచుగా వాళ్లు పుస్తకాల జాబితా పంపడం, మేము పుస్తకాలు పంఫడం చేస్తూ ఉంటాము.

**మీరు కొత్త పుస్తకాలు వేసినప్పుడు పత్రికల్లో వచ్చే సమీక్షలవల్ల ప్రచురణకర్తలకి సేల్స్ పెరుగుతాయంటారా?**

ఈమధ్య కాలంలో బుక్ ఇండస్ట్రీకి పత్రికల వల్ల చాలా మేలే జరుగుతోంది. అయితే, రివ్యూలు ఎన్ని పుస్తకాలకొస్తున్నాయ్? అన్నింటికీ చేస్తారా? అంటే చేయకపోవచ్చు. పత్రికల్లో రివ్యుకి ఎన్ని పేజీలు కేటాయిస్తారు? ఎన్ని పుస్తకాలు రివ్యూ చేస్తారు? మరి మార్కెట్లోకి ఎన్ని పుస్తకాలు వస్తున్నాయ్? ఇలా ఆలోచిస్తే పత్రికల పాత్ర ఎక్కువ లేదనిపించవచ్చు కానీ, ఆమాత్రం అన్నా సేల్స్ అవుతున్నాయంటే పత్రికల వల్లే. అయితే, ఒక పుస్తకం రిలీజ్ విషయం పత్రికల్లో ప్రకటనగా వెయ్యాలంటే చాలా ఖర్చు అవుతుంది. అందుకని, పుస్తకం గురించి తెలియాలంటే పత్రికల్లో రివ్యూలు రావల్సిందే.

**మీ బ్రాంచీలు ఎక్కడున్నాయి?**

గుంటూరులో ఉండేది. మద్రాసులో ఉండేది. కానీ, ఇప్పుడు మూసేశాము.

**మరి హైదరాబాదులో ఉన్నది?**

సరిగ్గా చెప్పాలంటే అది మా బ్రాంచీకాదు. కానీ, వాళ్లు మా స్నేహితులే. ఆవిధంగా చూస్తే బ్రాంచీ అనుకోవచ్చు. అయితే, రెండూ స్వతంత్రంగా పనిచేస్తాయి.

**మీ పిల్లలు నవోదయను ముందుకు తీసుకు వెళ్తున్నారా?**

మా అబ్బాయి చూసుకుంటున్నాడు.

**పుస్తకాలు కొనేవారిలో ట్రెండ్స్ ఎలా ఉన్నాయి?**

పర్సనాలిటీ డెవెలప్‌మెంట్ ఎక్కువ కొంటున్నారు. ఈమధ్య రెండు మూడు షాపుల్లో కూడా ఇదే చెప్పారు.వ్యక్తిత్వ వికాసం పుస్తకాలు రాసేవాళ్లూ ఉన్నారు. చదివేవారూ ఉన్నారు కదా. చదవడం అనేది అలవాటయితే, కొంతకాలం పోయిన తరువాత వాళ్లే చదవగా చదవగా, పాఠకులే తమకి ఏది కావాలో అది తెలుసుకుని దారి మళ్లుతారు.

**నవోదయ గురించి అయిపోయింది మీ గురించి చెప్పండి- మీరెలాంటి పుస్తకాలు చదువుతారు?**

మీరు ఎలాంటి పుస్తకాలు చదవరు? అని అడగాలి మీరు. శరత్, గోపీచంద్, కొ.కు ఇలాంటి వారంటే ఇష్టం.

**తెలుగు, ఇంగ్లీషు రెండు భాషల్లో చదువుతారా?**

ఇంగ్లీషు పెద్దగా చదవను. అయితే, హిందూ పేపర్ తరుచుగా చదువుతాను. కరెస్పాండెన్స్ కూడా ఇంగ్లీషులోనే నడుపుతాను. కానీ, మరీ తప్పనిసరైతే తప్ప ఇంగ్లీషు చదవను. అవసరాన్నిబట్టి ఏదైనా చదువుతాను.


## యువత ప్రతిభకి పట్టం

**మన పిల్లలు ఎందరో అనేక రంగాలలో అసాధారణ ప్రతిభా పాటవాలని ప్రదర్శిస్తున్నారు. ఇటువంటి అసాధారణ ప్రతిభావంతులెవరైనా మీకు తెలిస్తే దయచేసి మాకు తెలియచెయ్యండి. తానాపత్రికలో పరిచయం చేద్దాము.**

***Please email to editor@tana.org***



# MEDICAL INSURANCE FOR VISITORS TO USA

## OUR SERVICES

- USA VISITOR INSURANCE
- INTERNATIONAL TRAVEL INSURANCE
- SCHENGEN / EUROPE INSURANCE
- TRIP CANCELLATION INSURANCE
- INTERNATIONAL STUDENT INSURANCE
- NEW IMMIGRANT INSURANCE



**MURALI TALLURI**
FOUNDER
+1 (512) 917-8686
murali@visitorsplaza.com

**VISITORS PLAZA**
Visitors Medical Insurance Experts

www.visitorsplaza.com | info@visitorsplaza.com
1.800.610.2567

UNDAVALLI
CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

2 ~~Bhk~~, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS

APRERA APPROVED



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports






Design By CREATIVE ETHICS.COM +919032932953 (INDIA)

SRIVALLI
PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

**on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA**

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io